DATE: 05-07-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 83

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

మంగళవారం 05 జూలై, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



అర్హులైన రైతులందరికి 'రైతుబంధు'
ఐదు ఎకరాల పైబడి ఉన్న రైతులకు నేటి నుంచి నిధులు జమ
5లో



నేటి నుంచి బల్కం అమ్మవారి కల్యాణ మహోత్సవాలు
5న కల్యాణం.. 6న రథోత్సవం
5లో



## భారతావనికి అల్లూరి స్ఫూర్తిదాయకం

- పుణ్యభూమికి రావడం నా అదృష్టం
- ఈ వీరభూమికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా
- మన్యం వీరుడు, తెలుగు జాతి యుగపురుషుడు అల్లూరి
- అల్లూరి జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ

అమరావతి,జూలై4:
తెలుగు వీర లేవరా..దీక్షబూని సాగరా... అంటూ అచ్చుతెలుగులో తొలిపలుకులు పలికిన ప్రధాని మోదీ అల్లూరిని ఘన నివాళి అర్పించారు. ప్రధాని మోదీ అల్లూరి సీతారామ రాజు ధైర్యాన్ని..స్ఫూర్తిని కొనియాడారు. భీమవరంలో అల్లూరి 125వ జయంతి వేడుకల్లో పాల్గొన్న పీఎం మోదీ 30 అడుగులు అల్లూరి కాంస్య విగ్రహాన్ని వర్చ్యువల్ గా ఆవిష్కరించారు. అల్లూరి కుటుంబసభ్యులైన అల్లూరు శ్రీరామ రాజును ప్రధాని మోదీ సత్కారించారు.

- మిగతా 2లో

# మాటల్లో విషం

## బీజేపీ అన్నింట్లో ఫెయిల్ అయ్యింది

రాష్ట్రానికి మొండి చేయి
బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వలేదు
తెలంగాణ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదు
అధికార యావ తప్ప, ప్రజల గురించి ధ్యాస లేదు

కల్లబొల్లి కబుర్లు, జుమ్లాలు తప్ప బీజేపీకి మరేమీ తెలియదు

- రాష్ట్ర ప్రజలకు పనికొచ్చే ఒక్క ప్రకటన చెయ్యలేదు
- సారలమ్మ జాతరకు జాతీయ హోదా ఎందుకు ప్రకటించలేదు
- తెలంగాణా గిరిజనులకు మోడీ సర్కార్ అన్యాయం
- హామీల అమలులో తెలంగాణాకు మొండి చెయ్యి
- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?
- నియామకాలపై మాట్లాడే హక్కు మీకు లేదు
- కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనం మీకేం అర్థమవుతుంది
- బీజేపీ వైఫల్యాల చిట్టా విప్పితే చాంతాడంత ఉంటుంది
- మిల్లుల్లో మొత్తం 90లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ
- ఎఫ్‌సీఐ ఎందుకు సేకరించడం లేదు
- నల్లధనం తీసుకొస్తామని పూర్తిగా విఫలం
- 15 లక్షలు అకౌంట్‌లో వేస్తామని ప్రగల్భాలు పలికారు
- 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారు
- మేక్ ఇన్ ఇండియా నినాదం అట్టర్ ఫ్లాప్
- కేసీఆర్ త్యాగాన్ని గుర్తించి మాట్లాడాలి
- నోటికి వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ ప్రజలు సహించరు
- ప్రధాని ప్రసంగం పై స్పందించిన మంత్రి హరీష్ రావు
- బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు



హైదరాబాద్,జూలై4: సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో బీజేపీ నిర్వహించిన విజయ సంకల్ప సభ లో ప్రధాని మోడీ ప్రసంగంపై టీఆర్ఎస్ మంత్రులు విరుచుకుపడుతున్నారు. సీఎం కేసీఆర్ అడిగిన ఒక ప్రశ్నకు ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పలేదని, అసలు తమకు జవాబుదారీతనమే లేదని మోడీ మరోమారు నిరూపించుకున్నారని మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు. బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా దేశానికి, తెలంగాణకు సంబంధించిన అభివృద్ధి విధానం ఏదైనా ప్రకటిస్తారని ఆశించామని, కానీ పార్టీకి ఆ విధానమే లేదని మోడీ తేల్చేశారని ఎద్దేవా చేశారు. కల్లబొల్లి కబుర్లు, జుమ్లాలు తప్ప ఆ పార్టీకి మరేమీ తెలియదని మండిపడ్డారు. ప్రధాని ప్రసంగం పై స్పందించిన మంత్రి హరీష్ రావు ప్రధాని రాష్ట్ర ప్రజలకు పనికొచ్చే ఒక్క ప్రకటన చేయలేదని ధ్వజమెత్తారు. గిరిజన మహిళకు రాష్ట్రపతిగా అవకాశం ఇచ్చామని చెబుతున్న కేంద్ర మంత్రులు, గిరిజనులకు రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి పంపితే ఇంతవరకు ఎందుకు ఆమోదించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన యూనివర్సిటీకి అనుమతులు నిధులు ఇవ్వలేదని పేర్కొన్న హరీష్ రావు సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయ హోదా ఎందుకు ప్రకటించలేదని ప్రధాని మోడీని నిలదీశారు. తెలంగాణ గిరిజనులు మీకు కనిపించడం లేదా అంటూ హరీష్ రావు మండిపడ్డారు. గుజరాత్ కు క్రూడాయిల్ రాయల్టీ 763 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇక రాజ్ కోట్ కు ఎయిమ్స్, బుల్లెట్ ట్రైన్ ఇచ్చారని గుర్తు చేశారు. ఆయుర్వేదిక్ యూనివర్సిటీ కి జాతీయహోదా ఇవ్వడంతోపాటు, ట్రెడిషనల్ మెడిసిన్ కు గ్లోబల్ సెంటర్ మంజూరు చేశారని పేర్కొన్నారు. మిషన్ యూపీ కింద రూ. 55,563 కోట్లు, 9 మెడికల్ కాలేజీలు, కాశీ విశ్వనాథ్ కారిడార్ ప్రకటించారని హరీష్ రావు తెలిపారు. కర్ణాటకకు

- మిగతా 2లో

## స్టార్టప్‌లో టాప్ పెర్ఫార్మర్‌గా ఎంపికైన తెలంగాణ

స్టార్టప్ ర్యాంకింగ్-2021 విడుదల

విడుదల చేసిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

హైదరాబాద్,జూలై4: జాతీయ స్థాయిలో తెలంగాణకు మరో ప్రతిష్ఠాత్మక అవార్డును సొంతం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్టేట్ స్టార్టప్ ర్యాంకింగ్-2021లో తెలంగాణ టాప్ పెర్ఫార్మర్ రాష్ట్రంగా ఎంపికైంది. సోమవారం ఢిల్లీలో స్టేట్ స్టార్టప్ ర్యాంకింగ్-2021 జాబితాను కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ విడుదల చేశారు. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించడంలోనూ, అధునాతన ఎకోసిస్టమ్‌ను నిర్మించడంలోనూ తెలంగాణ ముందంజలో ఉన్నదని ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం సైన్స్, పరిశోధన, - మిగతా 5లో

## ఆగస్ట్ 7న ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్ష

21న కానిస్టేబుల్ ప్రాథమిక రాతపరీక్ష

హైదరాబాద్,జూలై4:
ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రిమిలినరీ పరీక్షలు నిర్వహించే తేదీలను బోర్డు ప్రకటించింది. ఆగస్ట్ 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ సోమవారం వెల్లడించింది. ఆగస్ట్ 21వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కానిస్టేబుల్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం 80,039 పోస్టుల్ని భర్తీ చేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే.

- మిగతా 2లో

## అలవోకగా..

### విశ్వాసపరీక్షలో ఏక్‌నాథ్ షిండే విజయం

- షిండేకు 164 మంది శాసనసభ్యుల మద్దతు
- ఓటింగ్ నిర్వహించిన స్పీకర్ నర్వేకర్
- ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఎస్పీకి చెందిన ఎమ్మెల్యేలు



ముంబయి,జూలై4:
మహారాష్ట్ర రాష్ట్ర శాసనసభలో సోమవారం జరిగిన విశ్వాసపరీక్షలో కొత్త ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విజయం సాధించారు. సీఎం షిండేకు 164 మంది శాసనసభ్యుల మద్దతుగా ఓటు వేశారు. మహారాష్ట్ర అసెంబ్లీలో సోమవారం జరిగిన విశ్వాసపరీక్షలో సీఎం షిండే నెగ్గినట్లు శాసన సభాపతి రాహుల్ నర్వేకర్ అసెంబ్లీలో ప్రకటించారు. షిండే-బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 99 ఓట్లు పోలయ్యాయి. మహారాష్ట్రలో కొత్త ప్రతిపక్ష నాయకుడిగా ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ ఎంపికయ్యే అవకాశం ఉంది. షిండే ప్రభుత్వానికి భారీ మద్దతు ఇచ్చినందుకు

- మిగతా 2లో




## పారిశ్రామికంగా తెలంగాణ ముందంజ

వాణిజ్యంలో ఎక్కువసార్లు రాష్ట్రం మొదటి స్థానం
టీఎస్ఐపాస్‌లో కీలక నిబంధనలు తీసుకువచ్చాం
పెట్టుబడులకు రాష్ట్రంలో స్వీయ ధ్రువీకరణ హక్కు
ఎక్సలెన్స్ అవార్డుల ప్రధానోత్సవంలో మంత్రి కేటీఆర్

హైదరాబాద్,జూలై4:
పరిశ్రమల విషయంలో గతంలో గుజరాత్, మహారాష్ట్ర కర్నాటక వంటి రాష్ట్రాలు ముందుండేవని, ప్రస్తుతం తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని మంత్రి కేటీఆర్ అన్నారు.సులభతర వాణిజ్యంలో ఎక్కువసార్లు రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచినట్ల పేర్కొన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఎక్సలెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై.. 19 కేటగిరిల్లో రాణించిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగ విషయంలో ప్రభుత్వ జోక్యం ఎంత తక్కువా ఉంటే అంత మంచిదని, ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని టీఎస్ఐపాస్‌లో కీలక నిబంధనలు పొందుపరిచినట్లు తెలిపారు. దేశంలో ప్రాంతాలను బట్టి ఆయా భాష మాట్లాడుతుంటారనీ, భాషను బట్టి ప్రతిభను అంచనా వేయొద్దన్నారు. సమాచారహక్కు చట్టం, విద్యాహక్కు చట్టం తరహాలోనే పెట్టుబడులకు రాష్ట్రంలో స్వీయ ధ్రువీకరణ హక్కు కల్పించినట్లు పేర్కొన్నారు. చట్టప్రకారం మా వ్యాపారం చేసుకుంటామని ఎవరైనా స్వీయ ధ్రువీకరణ ఇస్తే చాలని, ఎలాంటి ప్రభుత్వ అనుమతులు అవసరం లేకుండా తొలిరోజు నుంచే పరిశ్రమలను ప్రారంభించుకోవచ్చన్నారు. ఈ విషయాన్ని దేశంలో ఏ రాష్ట్రం చెప్పదని, ప్రభుత్వ మద్దతు అంటే ఈ తరహా సాధికారతను కల్పించడమేనన్నారు. దీన్ని మా ముఖ్యమంత్రి చేశారని కేటీఆర్ అన్నారు.

## సభలో ఎక్కడా కేసీఆర్ పేరెత్తని మోడీ

- వారిద్దరిది మిత్ర ధర్మం
- మోడీ చీకటి మిత్రుడు కెసిఆర్
- ఎందుకు కెసిఆర్ అవినీతిని ప్రశ్నించలేదు
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ గూటికి తెరాస మేయర్

2లో



## ప్రజానాడి




## వీరులను తలచుకోవడం మన విధి

- మన్యం వీరుడు అల్లూరికి ఘనంగా నివాళి
- ట్యాంక్‌బండ్‌పై అల్లూరి విగ్రహానికి కేటీఆర్ పుష్పాంజలి



హైదరాబాద్,జూలై4: వీరుడు దేశంలో ఎక్కడ పుట్టినా వీరుడే అని మంత్రి కేటీఆర్ అన్నారు. అల్లూరి సీతారామ రాజుని గుర్తుచేసుకోవడం భారతీయ పౌరుడి విధి అని చెప్పారు. అల్లూరి సీతారామా రాజు 125వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై నిర్వహించిన వేడులకు మంత్రులు శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి - మిగతా 2లో

## మోడీ..! రాష్ట్రానికీ కొత్తగా ఏమిచ్చారు..?

ప్రధానిగా ఎవరున్నా విభజన చట్టంలోని హామీలను అమలు చేయాల్సిందే
రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలు తెలంగాణ ప్రజల హక్కు
రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



హైదరాబాద్ జులై 04 (ప్రజామంటలు): రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయడం తప్ప తెలంగాణ రాష్ట్రానికి రాష్ట్రానికి కొత్తగా ఏమి ఇచ్చారో స్పష్టం చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు.
సోమవారం మంత్రుల నివాసంలో తనను కలిసిన విలేకరులతో

- మిగతా 5లో

# భారతావనికి అల్లూరి స్ఫూర్తిదాయకం

మొదటిపేజీ తరువాయి..

ల్లూరి నడియాడిన ఈ వీరభూమికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాన్నారు. యావత్ భారతావనికి అల్లూరి స్ఫూర్తిదాయకంగా నిలిచారని కొనియాడారు. మన్యం వీరుడు, తెలుగు జాతి యుగపురుషుడు అల్లూరి అంటూ కీర్తించారు. రంప ఆందోళన ప్రారంభించి నేటికి వందేళ్లు పూర్తయిందని ప్రధాని గుర్తు చేసారు. అల్లూరికి సంబంధించిన అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రధాని ప్రకటించారు. మొగల్లులోని ధ్యాన మందిర.. చింతపల్లి పోలీసు స్టేషన్ ను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. అల్లూరి జయంతి రోజు మనందరం కలుసుకోవడం అదృష్టంగా అభివర్ణించారు. పుణ్యభూమికి రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. యావత్ భారత్ తరపున అల్లూరి పాదాలకు వందనం చేస్తున్నానని పేర్కొన్నారు. అల్లూరి కుటుంబంతో వేదిక పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పుకొచ్చారు. పింగళి వెంకయ్య..కన్నెగంటి హనుమంతు..ఉయ్యాలవాడ..పొట్టి శ్రీరాములు వంటి వారు దేశానికి చేసిన సేవలను ప్రధాని గుర్తు చేసారు. మనమంతా ఒకటేనన్న భావనతో ఉద్యమం జరిగిందన్నారు. ఆదివాసీల శౌర్యం, ధైర్యానికి ప్రతీక అల్లూరి సీతారామరాజు నిలుస్తారంటూ ప్రధాని కీర్తించారు. దేశ చరిత్రలో అనాదిగా ఒకే దేశం, ఒకే భావన భాగమైందని చెప్పారు. మనదే రాజ్యం నినాదంతో ప్రజలను అల్లూరి ఒక్కతాటిపైకి తీసుకొచ్చారన్నారు. మన్యం వీరుడిగా ముందుకొచ్చి ఆంగ్లేయులతో వీరోచితంగా పోరాడారంటూ నివాళి అర్పించారు. ఆనాడు ఆంగ్లేయులకు ఎదురొడ్డి ఎందరో యువకులు పోరాడారంటూ కీర్తించారు. ప్రధానిదేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం మరింత పెరగాలని ప్రధాని పిలుపునిచ్చారు. లంబసింగిలో అల్లూరి సీతారామ రాజు మెమోరియల్.. బలి దానాలను ప్రతిబింబించే విధంగా మ్యూజియం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ధింసా జన్మదినం సైతం ఘనంగా నిర్వహించామని గుర్తు చేసారు. ప్రధానిదేశం కోసం బలిదానం చేసిన వారి కలను సాకారం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల కల సాకారం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గడిచిన 8 ఏళ్లలో అనేక కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. వకులు, మహిళలకు సమాన




అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటున్నామని చెప్పిన ప్రధాని..మహనీయుల కల సాకారానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ సంపదకు సంబంధించి 90 ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించామని వివరించారు. మన్యం ప్రాంతంలో ఉన్న యువకులకు కొత్త స్కిల్స్ ను అందించాలనే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసామన్నారు. ఏపీలో విశాఖలో ట్రైబల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు గురించి ప్రధాని చెప్పుకొచ్చారు. వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మన్యం జిల్లాల్లో 750 ఏకలవ్య పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. దమ్ము ఉంటే నన్ను ఆపుకోండి..అంటూ బ్రిటీష్ వారితో అల్లూరి ధైర్యంగా సవాల్ చేసారని గుర్తు చేసారు. ఈ రోజు మనమంతా 133 కోట్ల భారతీయులు కలసి కట్టుగా ముందుగా ఇదే స్ఫూర్తితో సవాళ్లు ఎదుర్కోవాలని సూచించారు. దమ్ముంటే భారత్ ను ముందుకు వెళ్లకుండా ఆపు అనే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మన దేశాన్ని ఎవరీ నిలువరించ లేరని స్పష్టం చేసారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వాళ్లను మరువం.. వారిని గుర్తించి..వారి స్ఫూర్తితో పని చేస్తామంటూ ప్రధాని వెల్లడించారు.

# అలవోకగా..

## విశ్వాసపరీక్షలో ఏక్‌నాథ్ షిండే విజయం

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

షిండే నమ్మకమైన శివసైనికుడు. అతను బాలాసాహెబ్ సిద్ధాంతానికి విధేయుడు అని డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్ చెప్పారు. ఎస్పీకి చెందిన అబూ అజ్మీ, రయీస్ షేక్, ఏఐఎంఐఎం ఎమ్మెల్యే షా తారిఖ్ అన్వర్‌లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఏక్‌నాథ్ షిండేకు బీజేపీ, సేన 'రెబెల్స్', స్వతంత్రులు, ప్రహార్ పార్టీకి చెందిన దాదాపు 164 మంది ఎమ్మెల్యేల మద్దతు పలికారు. మొత్తంగా మహారాష్ట్ర అసెంబ్లీలో ఎదుర్కొన్న బల పరీక్షలో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం విజయం సాధించింది. కొత్త స్పీకర్ రాహుల్ నార్వేకర్ ఆధ్వర్యంలో ఓటింగ్ జరిగింది. షిండే ప్రభుత్వానికి 164 ఓట్లు అనుకూలంగా రాగా..99 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. 106 మంది బీజేపీ ఎమ్మెల్యేలు, 39 మంది షిండే వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, మరో 19 మంది స్వతంత్రులు షిండే సర్కారుకు మద్దతు తెలిపారు. దీంతో బలపరీక్షలో సీఎం షిండే విజయం సాధించినట్లు స్పీకర్ రాహుల్ నర్వేకర్ ప్రకటించారు. ఉదయం అసెంబ్లీ మొదలు అవ్వగానే శివసేన, బీజేపీ నేతల ప్రతిపాదనలతో స్పీకర్ విశ్వాస పరీక్షను నిర్వహించారు. మొదట మూజువాణీ ఓటు ద్వారా బలపరీక్షను పూర్తి చేయగా..డివిజన్ ఆఫ్ ఓటు పద్ధతితో బలపరీక్ష చేపట్టాలని విపక్షం డిమాండ్ చేసింది. దీంతో సభాపతి డివిజన్ ఆఫ్ ఓటింగ్ పక్రియ చేపట్టారు. ఈ పరీక్షలో షిండేకు అనుకూలంగా ఉన్న ఎమ్మెల్యే లేచి నిలబడ్డారు. అసెంబ్లీ సిబ్బంది లెక్కించగా..షిండేకు 164 మంది ఎమ్మెల్యేలు ఓటేశారు. దీంతో బీజేపీ మద్దతుతో షిండే ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మహావికాస్ అఘాడీకి నేతృత్వం వహించిన శివసేనకు 55 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. అందులో 39 మంది షిండే వెంట నడిచారు. ఆదివారం నుంచి ఇప్పటి వరకు మరో ఇద్దరు శివసేన ఎమ్మెల్యేలు షిండేకు మద్దతిచ్చారు. దీంతో ఠాక్రే వర్గానికి 14 మంది ఎమ్మెల్యేలే మిగిలారు. మహావికాస్ అఘాడీ నుంచి వైదొలగి బీజేపీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని షిండే వర్గం ఉద్ధవ్ ఠాక్రేను కోరింది. కానీ దీనికి ఠాక్రే ఒప్పుకోలేదు. దీంతో ఠాక్రే ప్రభుత్వం సభలో బలం నిరూపించుకోవాల్సిందిగా ఆదేశించాలని గవర్నర్ ను మాజీ సీఎం, బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ కోరారు. దీంతో సభలో మెజారిటీ చూపించాలని గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు. బలం లేకపోవడంతో సీఎం పదవికి ఉద్ధవ్ ఠాక్రే రాజీనామా చేశారు. 288 మంది సభ్యులున్న సభలో బీజేపీకి 106 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. తిరుగుబాటు సేన వర్గానికి 41 మంది బలం ఉంది. మరోవైపు షిండే వర్గం ఎమ్మెల్యేను శివసేన విప్ గా గుర్తిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకోవడంపై ఉద్ధవ్ ఠాక్రే వర్గం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఠాక్రే వర్గం తరఫున సీనియర్ న్యాయవాది మను సింఘ్వీ వాదనలు వినిపించారు. కొత్తగా నియామకం అయిన స్పీకర్‌కు విప్‌లను గుర్తించే అధికారం లేదన్నారు. అన్ని అంశాలపై ఈనెల 11న విచారణ చేపడతామని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

# వీరులను తలచుకోవడం మన విధి

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్ హాజరయ్యారు. అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. అందరికి అల్లూరి సీతారామరాజు 125వ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మన్యం వీరుడి జయంతి వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో కుమ్రం భీమ్ ఈ ప్రాంత గిరిజనుల హక్కుల కోసం నాటి నిజాం ప్రభువు పై తెగించి పోరాడారని చెప్పారు. అదేవిధంగా తెలుగుజాతిని ప్రభావితం చేసేలా అల్లూరి సీతారామరాజు ఆంగ్లేయులపై దీరోధాత్తంగా పోరుసలిపారని వెల్లడించారు. అలాంటి వీరుల స్ఫూర్తితో ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనప్పటికీ సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. నగరంలోని ఖానామెట్‌లో అల్లూరి భవన నిర్మాణం కోసం మూడెకరాల భూమిని సీఎం కేసీఆర్ కేటాయించారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు గొప్ప వీరుడని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రభుత్వం అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని చెప్పారు. అల్లూరి జయంతి వేడుకలు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇంతవరకు అధికారికంగా జరుగలేదని ఇదే మొదటిసారన్నారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు మనదేశంలో పుట్టినందుకు అందరం గర్వపడాలని మంత్రి కేటీఆర్ అన్నారు. తాము కొమరం భీం, అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్న కేటీఆర్..గిరిజన హక్కుల కోసం అల్లూరి పోరాడారని చెప్పారు. వీరుడు ఎక్కడ పుట్టినా వీరుడేనని.. అలాంటి విప్లవ వీరుడు అల్లూరి మనదేశంలో పుట్టినందుకు మనందరికీ గర్వకారణం అన్నారు. కాల్చితే వెన్నుమీద కాదు.. గుండె మీద కాల్చమని ధైర్యంగా చెప్పిన మహాను భావుడు అల్లూరి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. జల్... జంగల్... జమీన్ కోసం కొమరం భీమ్ పోరాడారని... బ్రిటిష్ వారిపై అల్లూరి పోరాడారని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా 8 ఏళ్ళుగా తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. క్షత్రియుల కోసం స్థలం అడిగారని... క్షణం ఆలోచించకుండా మూడు ఎకరాల భూమిని కేసీఆర్ కేటాయించారని అన్నారు. త్వరలో భవన నిర్మాణం పూర్తిచేసుకుని దానికి అల్లూరి పేరు పెడతామని మంత్రి కేటీఆర్ చెప్పారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో అల్లూరి సీతారామరాజు శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు ధన్యవాదాలు అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారులను సీఎం కేసీఆర్ ఎప్పుడూ మరిచిపోరని చెప్పారు.

## ఆగస్ట్ 7న ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

ఇందులో 17,291 పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఏప్రిల్ 28న నోటిఫికేషన్లను సైతం జారీ చేసింది. ఆయా నోటిఫికేషన్ల ద్వారా మొత్తం 17,291 పోస్టుల్ని భర్తీ చేయనున్నది. ఇందులో 554 ఎస్ఐ పోస్టులు, 15,644 కానిస్టేబుల్ పోస్టులు, 614 ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇప్పటికే బోర్డు దరఖాస్తులను సైతం స్వీకరించిన విషయం తెలిసిందే.ప్రస్తుతం పరీక్షల నిర్వహణకు కసరత్తు చేస్తున్నది. పరీక్షలకు హాజరయ్యే ఎస్ఐ అభ్యర్థులు ఈ నెల 30 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, కానిస్టేబుల్ అభ్యర్థులకు సంబంధించిన హాల్ టికెట్లు ఆగస్ట్ 10 నుంచి %ఘఘ్.ంజూతీఎ.ఱఅ% వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని బోర్డు తెలిపింది.

ఎస్ఐ పోస్టులకు 2.45లక్షల మంది అభ్యర్థులు, కానిస్టేబుల్ పోస్టులకు 6.50లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎస్ఐ పోర్టులకు హైదరాబాద్ సహా 20 పట్టణాల్లో పరీక్షా కేంద్రాలు, కానిస్టేబుల్ పోస్టులకు హైదరాబాద్ సహా 40 పట్టణాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నది.

# మాటల్లో విషం

మొదటిపేజీ తరువాయి..

తుముకూర్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, ముంబై బెంగళూరు మధ్య ఎకనామిక్ కారిడార్, మైసూరు టెక్స్ టైల్ మెగా క్లస్టర్ వంటివి ఇచ్చారని, కానీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం మొండిచేయి చూపించారని మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్రం నుంచి లక్ష కోట్ల విలువైన ధాన్యాన్ని కొన్నామని చెబుతున్న ప్రధాని నరేంద్ర మోడి నెల రోజులుగా 90 లక్షల టన్నుల ధాన్యానికి సంబంధించిన బియ్యాన్ని ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. తాము అడిగిన ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పకుండా మోడి ప్రసంగం సాగిందని మంత్రి హరీష్ రావు ఎద్దేవా చేశారు.

అధికారంలోకి వస్తాం.. వస్తాం.. అని చెప్పడమే తప్ప రాష్ట్రం గురించో, ప్రజల గురుంచో ఒక్క మాటైనా చెప్పారా.. 18 రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చారు. ఒక్కరైనా మా రాష్ట్రంలో ఈ పథకం అమలు చేస్తున్నాం.. అని చెప్పుకున్నారా.. తెలంగాణలో అమలు చేయాలి అని డిమాండ్ చేశారా. పథకాల గురించి, అభివృద్ధి గురించి మాట్లాడే సత్తా లేక అసత్య, అర్ధ సత్యాలు ప్రచారం చేశారు. అమిత్ షా గారు.. నీళ్లు వచ్చాయా.. నిధులు వచ్చాయా... నియామకాలు వచ్చాయా.. అని ఒకటికి మూడు సార్లు అడిగారు. అరిగిన గ్రామ ఫోన్ రికార్డు లెక్క ఒక్కటే అడుగుడు.నీళ్లు వచ్చింది నిజం, నిధులు వచ్చింది నిజం, నియామకాలు జరిగింది నిజం.నీళ్ల గురించి కావాలంటే, ఉమ్మడి పాలమూరు జిల్లా వెళ్లి చూడు, వరంగల్ జిల్లా వెళ్లి చూడు, కరీంనగర్ జిల్లా వెళ్లి చూడు, నల్గొండ జిల్లా వెళ్లి చూడు. ఎక్కడికి వెళ్లి చూసినా కాళేశ్వరం ఫలితాలు కళ్లముందు కనిపిస్తాయి. ఎక్కడికి వెళ్దామో చెప్పండి. నీళ్లు పారుతున్నాయా లేదా చూడడానికి. సత్యదూరమైన మాటలు మాట్లాడుతరు.కరీంనగర్ జిల్లా రిజ్వాయర్ల ఖిల్లా అయ్యింది. ఎస్ఆర్ఎస్‌పీ ద్వారా రివర్స్ పంపింగ్ జరుగుతున్నది. రాష్ట్రంలో ఉన్న మీ కార్యకర్తలను అడగండి నీళ్లు వచ్చాయా లేదా చెబుతారు.

పెరిగిన పంట సాగు సాక్ష్యం..పండిన పంట సాక్ష్యం. నీతి అయోగ్ రిపోర్టులు నిదర్శనం. అంతెందుకు ప్రధాని మోదీనే చెప్పారు. లక్ష కోట్ల పంట కొనుగోలు చేశామని చెప్పారు. తెలంగాణలో నీళ్లే రాకుంటే, సాగు జరగకుంటే , లక్ష కోట్ల పంట మోదీ ఎలా కొనుగోలు చేశారు. అది సాధ్యమయ్యే పనేనా. 2014లో 68లక్షల మెట్రిక్ 2.60 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. దాదాపు రెండు కోట్ల టన్నుల ధాన్యం ఎక్కువ పండింది. దేశంలో ఒక ఆర్థిక సంవత్సరంలో అతి ఎక్కువ వరి ధాన్యం పండించిన రెండో రాష్ట్రం తెలంగాణ నీతి అయోగ్ లెక్కల్లో చెప్పింది. కాళేశ్వరం, కల్వకుర్తి, నెట్టెంపాడు, సింగూరు కాల్వలు పూర్తి చేయడం వల్ల, వాగుల మీద, వంకల మీద చెక్ డ్యాంలు కట్టడం వల్ల ఇంత పంట పండింది. ఉమ్మడి ఏపీలో సాధ్యం కాని పని ఇప్పుడు సాధ్యమైంది. గోదావరి జలాలు, కృష్ణా జలాలు వచ్చాయి కాబట్టి పంట పండింది. తెలంగాణ వ్యవసాయ రంగం గడిచిన ఏడేళ్లలో 10శాతం వృద్ధి చెందగా, ఇదే సమయంలో దేశంలో కేవలం 3శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. నీతి అయోగ్ చెప్పింది. గతేడాది ఏకంగా 21శాతం వృద్ధి నమోదు చేసి రికార్డు సృష్టించాం. వ్యవసాయం అనుబంధ రంగాల్లో వృద్ధి విషయంలో మనం దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతున్నాం. ఇదంతా నీళ్లు రాకుండానే సాధ్యమైందా....సీఎం కేసీఆర్ గారు విప్లవాత్మకమైన విధానాలు తెలంగాణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశాయి. ప్రతి గుంటకు నీళ్లు అందేలా చేయడం, ఉచితంగా నాణ్యమైన కరెంట్ పంపిణీ, రైతు బంధు, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు ఇందుకు దోహదం చేశాయి. నీళ్లు అందుతున్నాయా లేదా తెలుసుకునేందుకు ప్రతి ఊళ్లలో నిండుకుండాల ఉన్న చెరువులు సాక్ష్యం, ఊళ్లకు వెళ్లి రైతులను అడిగి చూడు నీళ్ల గురించి, కరెంట్ సరఫరా గురించి చెబుతారు. బీడు భూముల్లో నీరు పారినయి కాబట్టి తెలంగాణలో ఇంత పెద్ద మొత్తంలో పంట పండింది. నీళ్లు రాలేదని అమిత్‌షా అన్న మాటలకు తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారు. స్థాయిని తగ్గించుకుంటూ మాట్లాడుతున్నారు. గౌరవాన్ని తగ్గించుకుంటున్నారు. నిధుల విషయంలో తెలంగాణ గురించి మాట్లాడే హక్కు అమిత్‌షాకు లేనే లేదు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దేశానికి ఒక రోల్ మోడల్. కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.

తలసరి ఆదాయం విషయంలో తెలంగాణ 2014-15లో 1,24,104 ఉంటే, 2021-22లో 2,78,833కు చేరుకున్నాం. దేశంలోనే మూడో ర్యాంకులో ఉన్నాం. ఇదే సమయంలో దేశ తలసరి ఆదాయం 2014-15లో 86,467 గా ఉంటే, 2021-22లో 1,49,848గా మాత్రమే నమోదైంది.

డబుల్ ఇంజిన్ గ్రోత్ అని చెప్పుకునే యూపీ తలసరి ఆదాయం 2014-15లో 42,267 గా ఉంటే, 2021-22లో 71,442 గా ఉంది. యూపీతో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం మూడు రెట్ల కంటే ఎక్కువగా ఉన్నాం. ఇదేలా సాధ్యమైంది. నిధులు సాధించడం వల్ల పెరిగింది. స్వరాష్ట్రంగా తెలంగాణ ఏర్పడటం వల్ల సాధ్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ అని చెప్పుకునే యూపీలో ఎందుకు తలసరి ఆదాయం పెరగలేదు. దేశంలో జీడీపీకి 1శాతం ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. దేశాన్ని సాధుతున్న మూడు నాలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. అలాంటి తెలంగాణ గురించి అమిత్ షా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా. మేము సంపద పెంచాము.. ప్రజలకు పంచాము. రైతు బంధు, రైతు బీమా, ఆసరా ఫించన్లు, కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్లు ఇలా అనేక పథకాల రూపంలో ప్రజల ఇళ్లకు నిధులు చేరుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు అభివృద్ధి మీద 11 లక్షల కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2014-15లో 62వేల కోట్లు ఉన్న బడ్జెట్, ఇప్పుడు లక్ష 85వేల కోట్లకు చేరింది. ఏడేళ్లలో 3 రెట్లు పెంచగలిగాం. రోడ్లు, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, 24 గంటల కరెంట్... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. తెలంగాణకు కేంద్రం నుంచి సాయం అందకున్నా, నిధులు ఇవ్వకపోయినా మా అభివృద్ధి ఆగలేదు. తెలంగాణకు హక్కుగా ఇవ్వాల్సిన నిధుల గురించి ఏమైనా చెబుతారు అనుకున్నాం ఒక్క మాట మాట్లాడకుండా వెళ్లిపోయారు.

మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కోసం 24వేల కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ చెప్పింది 13వ ఆర్థిక సంఘం 1,129 కోట్లు ఇవ్వాలి. 14వ ఆర్థిక సంఘం 817 కోట్లు ఇవ్వాలి. 15వ ఆర్థిక సంఘం 6,000 కోట్లు ఇవ్వాలి. వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి గ్రాంట్ 1,350 కోట్లు, జీఎస్టీ పరిహారం 2248 కోట్లు, సీఎస్ఎస్ డ్యూస్ 454 కోట్లు, నిధులు వచ్చినయ్ కాబట్టే, తలసరి ఆదాయం పెరిగింది. మీ నియామకాలపై వైట్ పేపర్ విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం, బ్యాంకింగ్, మిలిటరీలో ఖాళీలు ఉన్నట్లు మీరే చెప్పారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తం అన్నారు. 8 ఏళ్లలో 16 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి ఇచ్చారా.. మీరు ఎలా నియామకాల గురించి మాట్లాడుతారు. మేం 2.5లక్షల ఉద్యోగాల భర్తీకి నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పెద్ద మొత్తంలో నియామకాలు జరిగాయి. లక్షా 50వేల పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వగా లక్షా 35వేల పోస్టుల భర్తీ ఇప్పటికే పూర్తయింది. ఇప్పుడు మరో 91వేల పోస్టుల భర్తీ ప్రక్రియను యుద్ధ ప్రాతిపాదికన జరపుతున్నాం. మొత్తం 2.50లక్షల ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నాం. అంతేకాదు ఉద్యోగాల క్యాలెండ్ విడుదల చేసుకోబోతున్నాం.

ఒక్క ఖాళీ లేకుండా క్యాలెండర్ ప్రకారం భర్తీ చేయాలని సీఎం కేసీఆర్ గారు నిర్ణయించారు. మీరు ఏం ఇచ్చారు. కేంద్రం వద్ద ఖాళీగా ఉన్న 16.5 లక్షల ఉద్యోగాల భర్తీ ఎప్పుడు చేస్తారో సమాధానం చెప్పండి. దేశ యువతకు సమాధానం చెప్పాలి. మీరు నింపరు. మా మీద బురద జల్లుతారు. మేం 2.5లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. మీరేం ఇస్తారో, ఎప్పుడు ఇస్తారో చెప్పండి. ఉన్న ఉద్యోగులను వీఆర్ ఎస్ ఇచ్చి ఇంటికి పంపుతున్నారు. మీరు ఉద్యోగాలు ఊడగొడితే, మేం ఉద్యోగాలు ఇస్తున్నాం. మీరు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతుంటే, మేం నిలబెడుతున్నాం.


తెలంగాణ ఉద్యమాల ఖిల్లా, పోరాటాల గడ్డ తెలంగాణ ప్రాంతం నీళ్లు, నిధులు, నియామకాలపై మాట్లాడే హక్కు మీకు అస్సలు లేదు. నైతికత లేదు మీకు. ప్రధాన మంత్రి గారు అర్ధ సత్యాలు చెబుతారు. మేం పది కిలోల బియ్యం ఇస్తున్నట్లు చెప్పారు. పది కిలోల బియ్యం పథకం మీద తెలంగాణ ప్రభుత్వం ఒక ఏడాదికి 4,246 కోట్లు ఏడాదికి ఖర్చు చేస్తున్నది. మా డబ్బులు మాకిచ్చి మేమే అందరికి ఇస్తున్నం అని చెప్పండి. ఆయుష్మాన్ భారత్ విషయంలో అదే మాట. ఆరోగ్య శ్రీ కింద 87లక్షల కుటుంబాలకు వర్తిస్తే, ఆయుష్మాన్ భారత్ కింద కేవలం 20లక్షల కుటుంబాలకు వర్తిస్తుంది.


# జిపి నిధుల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కు బుగ్గారం వాసుల విజ్ఞప్తి
- విచారణలో అవినీతికి, రాజకీయాలకు తావు లేకుండా చూడండి
- రికార్డుల్లోని పనులన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- దొంగ రికార్డులు, దొంగ తీర్మాణాలు, తప్పుడు బిల్లులపై చర్యలు గైకొనాలి
- నలుగురు డిపివో లు, ముగ్గురు డీఎల్పీవో లు మారినా జరుగని న్యాయం: చుక్క గంగారెడ్డి ఆరోపణ

జగిత్యాల/బుగ్గారం :

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంలో బాధ్యులందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గుగులోతు రవికి బుగ్గారం గ్రామస్తులతో కలిసి విడిసి చైర్మన్ చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై, ఇతర అవినీతి - అక్రమాలపై పూర్తిస్థాయిలో సమగ్ర క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని కోరారు. పకడ్బందీగా రికార్డులను, బిల్లులను, తీర్మాణాలతో సహా ఇతరత్రా పత్రాలన్నీ పరిశీలించి వెంటనే ఆధారాలతో సహా పూర్తి వివరాల నివేదికతో పాటు శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. నిధుల దుర్వినియోగంలో బాధ్యులైన వారందరిపై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు లిఖితపూర్వకంగా విజ్ఞాపన పత్రం అందజేశారు. గతంలో కూడా ఇలాగే అధికారులు తేది: 17-09-2020న విచారణ జరిపారు. ఆ విచారణలో దొంగ రికార్డులను, దొంగ బిల్లులను, తప్పుడు తీర్మాణాలను అధికారులు గ్రహించలేదన్నారు. లక్షలాది రూపాయల అక్రమ బిల్లులను కూడా ఆమోదించారని పేర్కొన్నారు.కేవలం రూ.16,14,585-00 లకు షో కాజ్ నోటీసులు కూడా జారీ చేశారని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లతోనో......? లేక పేరుకుపోయిన అవినీతితోనో.....?? ఆ షోకాజ్ నోటీసులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు నేటి వరకు





వెల్లడించలేదన్నారు. ఈ పోరాట సమయంలో నలుగురు జిల్లా పంచాయతీ అధికారులు, ముగ్గురు డివిజనల్ పంచాయతీ అధికారులు మారినా మాకు న్యాయం జరుగలేదని పిర్యాదులో బుగ్గారం గ్రామస్తులు పేర్కొన్నారు. మాచార హక్కు చట్టం - 2005 ను అనుసరించి అనేక దరఖాస్తులు, అప్పీళ్లు, ఫిర్యాదులు చేశామన్నారు.హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ లో కూడా కేసులు వేశామన్నారు. ఇట్టి పూర్తి సమాచారం ఇవ్వాలని గౌరవ సమాచార కమీషన్ ఆర్డర్ (తీర్పు) కూడా జారీ చేసిందన్నారు.అయినా అధికారులు, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఇవ్వాల్సిన సమాచారం నేటికీ ఇవ్వలేదన్నారు.ఏకంగా సమాచార కమీషన్ ఆర్డర్ (తీర్పులను) కూడా పంచాయతీ అధికారులు, ఉన్నతాధికారులు భేఖాతార్ చేశారని ఆరోపించారు.అధికారులు సమాచారం ఇవ్వకుండా లో-లోపల వాస్తవాలను, నిధుల దుర్వినియోగాన్ని కప్పిపుచ్చారని ఆరోపించారు. ఎక్కడెక్కడ నిధులు దుర్వినియోగం అయ్యాయో గ్రహించి మరోసారి జిల్లా కలెక్టర్ కు తేది: 09-05-2022న 16 ఫిర్యాదులు చేశామన్నారు. వీటిపై గత మంగళవారం అనగా తేది: 28-06-2022న డిఎల్పీవో విచారణ చేపట్టారని సూచించారు. 16 పిర్యాదులకు క్షేత్రస్థాయిలో రెండు పిర్యాదులపై మాత్రమే విచారణ జరిగిందన్నారు. వి త్రవ్వకున్నా పాత బావికే మళ్లీ బిల్లులు ఎత్తినట్లు, బోర్ వేయకున్నా పాత బోర్ కే మళ్లీ కొత్తగా బిల్లు ఎత్తినట్లు ప్రజా క్షేత్రస్థాయి విచారణలో బహిర్గతమైనదని పేర్కొన్నారు. వీటికి దొంగ ఎంబి రికార్డులు, దొంగ బిల్లుల రశీదులు, దొంగ/తప్పుడు తీర్మాణాలు కూడా సృష్టించి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని జిల్లా కలెక్టర్ ముందు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా అధికారులు స్పందించి మిగతా పనులన్నింటిపై, ఎత్తిన ప్రతి బిల్లుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా వారు కోరారు. ఈకార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, కప్పల మల్లేష్, రాజన్న, రాజమల్లయ్య, ప్రశాంత్, లింగన్న, రాగన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సభలో ఎక్కడా కేసీఆర్ పెరెత్తని మోడీ

- వారిద్దరిది మిత్ర ధర్మం
- మోడీ చీకటి మిత్రుడు కెసిఆర్
- ఎందుకు కెసిఆర్ అవినీతిని ప్రశ్నించలేదు
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ గూటికి తెరాస మేయర్

హైదరాబాద్,జూలై4: మోడీ, కెసిఆర్ పేరును ప్రస్తావించక పోవటం వ్యూహాత్మకం అని పలువురు భావిస్తుంటే, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కెసిఆర్ ను, మోడీని టార్గెట్ చేసి విమర్శలు గుప్పించారు. మోడీగారి మిత్ర ధర్మం చూశారుగా అంటూ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. తెలంగాణ మిత్రులారా తన చీకటి మిత్రుడు కెసిఆర్ పేరు కూడా ప్రస్తావించకుండా, తాను చేసిన ప్రసంగంలో ఎక్కడా కెసిఆర్ కుటుంబ పాలన, కెసిఆర్ కుటుంబ అవినీతి ఊసెత్తకుండా మోడీ మిత్ర ధర్మం పాటించారని బీజేపీ, టీఆర్ఎస్ భాయ్ భాయ్ అంటూ రేవంత్ రెడ్డి టార్గెట్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగం చేసిన శ్రీకాంతాచారి, జయశంకర్ లను ప్రస్తావించకుండా మోడీ ప్రసంగం సాగిందని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కెసిఆర్ అవినీతిపై బీజేపీ నేతలు మూడు సంవత్సరాలుగా మాటలు చెబుతున్నారని, మరి మోడీ ప్రసంగం లో ఎందుకు కెసిఆర్ అవినీతిని ప్రశ్నించలేదని రేవంత్ రెడ్డి నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై మాట్లాడిన నేతలు చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పాలని రేవంత్ రెడ్డి ప్రశ్నాస్త్రాలు సంధించారు. తెలంగాణ ఏర్పాటుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మోడీ, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకుండా ఏ విధంగా ప్రసంగిస్తారని రేవంత్ రెడ్డి నిలదీశారు. తెలంగాణ గడ్డపై ఉండి విభజనను ఆనాడు అమిత్ షా తప్పుబట్టారు అని మండిపడిన రేవంత్ రెడ్డి ప్రజలకు మోడీ, అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి మోడీ, కేసీఆర్ ఇప్పటి వరకు ఏం చేశారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ఇక ఇదే సమయంలో తెలంగాణా కాంగ్రెస్ కూడా మోడీ సభను టార్గెట్ చేసి ట్వీట్ చేసింది. చదువు రాని వాడిని ప్రధాన మంత్రిని చేస్తే.. గిట్లనే ఉంటది అంటూ ఆసక్తికర పోస్ట్ చేసిన తెలంగాణ కాంగ్రెస్ మోడీ ముందు స్క్రీన్ లేనిదే ఒక్క ముక్క అయిన మాట్లాడతావా అసలు? అంటూ ఎద్దేవా చేసింది. నీ కన్న నాల్గో తరగతి పిల్లోడు బెటర్ రా అయ్యా అంటూ ప్రధాని మోడీ పై సెటైర్లు వేసింది. హస్తం పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. మరో కీలక నేత చేరేందుకు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంది. ఇటీవల ఖైరతాబాద్ కార్పొరేటర్ హస్తం గూటికి చేరగా.. తాజాగా బడంగ్‌పేట మేయర్ తెరాసకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. బడంగ్‌పేట మేయర్ కాంగ్రెస్‌లో చేరడంతో అధికార తెరాసకు మరో షాక్ తగిలినట్లు అయింది. హైదరాబాద్ శివారు బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత, ఆమె భర్త నర్సింహారెడ్డి హస్తం గూటికి చేరారు. ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆమెతో పాటు కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం సంతోష శ్రీనివాస రెడ్డి, ఇతర నేతలు హస్తం పార్టీలో చేరారు. ఈ చేరికల కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టివిక్రమార్క ఉన్నారు. టీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి రాజీనామా లేఖ పంపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడంగ్‌పేట కార్పొరేషన్ అభివృద్ధిని కాంక్షించి కాంగ్రెస్ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిచిన తాను ఆ తర్వాత టీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. అప్పటి నుంచి పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అహర్నిశలు కష్టపడ్డామని, అంకితభావంతో సేవలు అందించామన్నారు.



జగిత్యాల జిల్లా బీజేపి దళిత మోర్చా కార్యదర్శి కొల్లూరి కేతి మరియు వారితో పాటు పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో తెరాస పార్టీలో చేరారు.

## పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు - ముఖ్య అతిథి గా జస్టిస్ జి చంద్రయ్య



**హైదరాబాద్ జులై 05 (ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ జస్టిస్ జి చంద్రయ్య, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డి జన్మదినోత్సవా వెదుకాలవ పాల్గొన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయంలో, జనార్ధన్‌రెడ్డి పుట్టినరోజు కేక్ కట్ చేసి, ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ వేడుకలలో సర్వీస్ కమీషన్ సభ్యులు శ్రీమతి కోట్ల అరుణ కుమారి, శ్రీమతి సుమిత్రా ఆనంద్ తనోబా, కారం రవీందర్ రెడ్డి, డాక్టర్ ఆరవెల్లి చంద్రశేఖర్ రావు, ఆర్ సత్యనారాయణ, కమిషన్ సెక్రటరీ శ్రీమతి. అనితా రామచంద్రన్, పాల్గొన్నారు. జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ, తమకు డాక్టర్ బి జనార్ధన్‌రెడ్డితో గల పరిచయాన్ని గురించి, వారి ఉన్నత ఆశయాలు, ఆలోచనలు మరియు ఆచరణలు గురించి గుర్తుచేశారు. జీవితంలో ప్రతి ఒక్క ముఖ్య సన్నివేశాన్ని, సందర్భాలను ఇలా మనకు అందుబాటులో ఉన్నవారి తో కలసి జరుపుకోవాలని తెలిపారు. వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మరిన్ని ముఖ్య బాధ్యతలు చేపడుతూ ప్రజలకు సేవలందించాలని వారిని ఆశీర్వదించారు.

## దళితబంధు 'సెంట్రింగ్ యూనిట్' ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జూలై 04 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ గాంధీ నగర్ లో నక్క గంగాధర్ కి దళిత బంధు పథకం ద్వారా మంజూరైన కేసిఆర్ సెంట్రింగ్ యూనిట్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే డా.



సంజయ్ కుమార్ ని గజమాలతో సన్మానించడం జరిగింది. అంతకుముందు వినాయకుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ%"%. దళిత బందు చాలా గొప్ప కార్యక్రమం అని, తర తరాలుగా దళిత బిడ్డలు వివక్ష కు గురి అయ్యారు అని, అన్ని కులాలలో బీదరికం ఉందని, కానీ దళిత బిడ్డల్ని అంటరాని వారీగా చిత్రీకరించారని, వారు మానసికంగా కృంగి పోయారు అని, కానీ నేడు ముఖ్యమంత్రి దళితులు ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ఎలాంటి బ్యాంక్ అప్రూవ్ లేకుండా డైరెక్ట్ గా దళిత బిడ్డల ఖాతాల్లో జమ చేయడం జరిగింది అని దేశంలో ఇలాంటి పథకం ఎక్కడా లేదని అన్నారు. ప్రతి ఒక్కరికీ దళిత బందు అనేది ముఖ్యమంత్రి ఆశయం అని, ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని అన్నారు. పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, చింత కుంట మినీ టాంక్ బండ్, పార్క్, ఓపెన్ జిమ్, వైకుంఠ ధామం ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని, అన్ని కులాల, కుల వృత్తులు అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్ర నిధులతో అత్యధిక శాతం వాటా మన తెలంగాణ నుండే వెళ్తుందని, కానీ మనకు వచ్చే నిధుల పట్ల మాత్రం కేంద్రం వివక్ష చూపిస్తుందని అన్నారు. ప్రతి పక్షాలు అధికారం మాకే అంటున్నారని ముందు అభివృద్ధి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలే లత శంకర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, హెచ్ సిఏ జిల్లా డైరెక్టర్ దావా సురేష్, భోగ ప్రవీణ్, జిల్లా రైతు బందు సమితి మెంబర్ దామోదర్ రావు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పవన్, వార్డు అధ్యక్షులు కృష్ణ, యూత్ అధ్యక్షుడు గిరి, కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ అక్రిడేషన్లు జిల్లా కలెక్టర్ శివ లింగయ్య

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు అందిస్తామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య హామీ ఇచ్చారు. గత మూడు రోజులుగా



జనగామ జిల్లా జర్నలిస్టులు చేస్తున్న నిరసనలో భాగంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరు కువినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీజేయు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జీవో నెంబర్ 239 ప్రకారం ఎం ప్యానెల్మెంట్ కలిగిన పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఐ య్అండ్ పి ఆర్ ఆదేశాల ప్రకారం కేటాయించిన అక్రిడేషన్ కార్డ్స్ జారీ చేయాలని, చిన్న, మధ్య తరహా పెద్ద పత్రికల తేడాలు లేకుండా పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల అందరికీ మొదటి విడత ప్రక్రియలోనే అక్రిడేషన్ కార్డ్స్ జారీ చేయాలని, టీజేయు జిల్లా అధ్యక్షుడు భూస రమేష్ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అర్హులైన ప్రతి ఒక్కరికి అక్కిడేషన్ కార్డ్స్ జారీ చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పింగిలి వేణుగోపాల్ రెడ్డి, బానోతు అనిల్ కుమార్, సంపత్ మహేందర్, మంగ శంకర్, ఇర్రి మల్లారెడ్డి, మామిడాల అశోక్, బండి శ్రీనివాస్ రెడ్డి, అనిల్ సుధాకర్, వినయ్ సాగర్, భాస్కర్, సత్యనారాయణ, శ్రీకాంత్ యాదగిరి, వెంకన్న, సుప్రీం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ కాంగ్రెస్ నేత
# జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు

**కోరుట్ల జనగామ జూలై 04 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యువ నాయకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జన హృదయ నేత పేద ప్రజల ఆశాజ్యోతి జువ్వాడి నర్సింగరావు జన్మదిన వేడుకలు నేడు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లూరు రోడ్ గల గడి ప్రాథమిక పాఠశాలలో చిన్నారి విద్యార్థుల మధ్యలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. స్కూల్ లో ఉన్న విద్యార్థులందరికీ నోటుబుక్స్ పెన్స్ మరియు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొంతం రాజం, తిరుమల గంగాధర్ లు కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు సంయుక్తంగా మాట్లాడుతూ.... తెలంగాణ ప్రాంత రాజకీయ నాయకులు, చిన్నప్పటి నుండి రాజకీయల లో ఆసక్తి ఉన్న యువ నాయకులు నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూన్నారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నర్సింగరావు ను భారీ మెజారిటీతో శాసన సభ్యులు గా గెలిపించుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలో పాల్గొన్నవారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గడ్డం వెంకటేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శులు తుపాకుల బాజన్న బన్న రాజేష్ కార్యదర్శులు మ్యాకల నర్సయ్య దండవేని వెంకట్ సహాయ కార్యదర్శులు ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త ఎస్ సి సెల్ పట్టణ అధ్యక్షులు పసుల కృష్ణప్రసాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు శ్రీరాముల



అమరేందర్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ మాజీ ఎంపీటీసీ పోతుగంటి వెంకగౌడ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని గంగనర్సయ్య, జక్కుల రాజన్న, సరికెల్ల నరేష్, మ్యాదరి లక్ష్మణ్, దండిక రాజం, ఎండీ నబి షకీల్, నజ్జు, ముజిబిత్, గంగదారీ శ్రీనివాస్, అడ్లగట్ట రాజు, గంగధారి సతీష్, వాసం అజయ్, చౌటుపల్లి మనోజ్ కుమార్, చిట్యాల అశోక్, చిట్యాల సిద్దు, రవికాంత్ మామిడాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిపి నిధుల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కు బుగ్గారం వాసుల విజ్ఞప్తి

### రికార్డుల్లోని పనులన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### దొంగ రికార్డులు, దొంగ తీర్మాణాలు, తప్పుడు బిల్లులపై చర్యలు గైకొనాలి

జగిత్యాల/బుగ్గారం: జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంలో బాధ్యులందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గుగులోతు రవికి బుగ్గారం గ్రామస్తులతో కలిసి విడిసి చైర్మన్ చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. బుగ్గారం గ్రామ పంచాయతీ



కార్యాలయంలో జరిగిన నిధుల దుర్వినియోగంపై, ఇతర అవినీతి - అక్రమాలపై పూర్తిస్థాయిలో సమగ్ర క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని కోరారు. పకడ్బందీగా రికార్డులను, బిల్లులను, తీర్మాణాలతో సహా ఇతరత్రా పత్రాలన్నీ పరిశీలించి వెంటనే ఆధారాలతో సహా పూర్తి వివరాల నివేదికతో పాటు శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. నిధుల దుర్వినియోగంలో బాధ్యులైన వారందరిపై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా విజ్ఞాపన పత్రం అందజేశారు. గతంలో కూడా ఇలాగే అధికారులు తేది: 17-09-2020న విచారణ జరిపారు. ఆ విచారణలో దొంగ రికార్డులను, దొంగ బిల్లులను, తప్పుడు తీర్మాణాలను అధికారులు గ్రహించలేదన్నారు. లక్షలాది రూపాయల అక్రమ బిల్లులను కూడా ఆమోదించారని పేర్కొన్నారు. కేవలం రూ.16,14,585-00 లకు షో కాజ్ నోటీసులు కూడా జారీ చేశారని సూచించారు. రాజకీయ ఒత్తిళ్లతోనో....? లేక పేరుకుపోయిన అవినీతితోనో...?? ఆ షోకాజ్ నోటీసులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు నేటి వరకు వెల్లడించలేదన్నారు. ఈ పోరాట సమయంలో నలుగురు జిల్లా పంచాయతీ అధికారులు, ముగ్గురు డివిజనల్ పంచాయతీ అధికారులు మారినా మాకు న్యాయం జరుగలేదని పిర్యాదు లో బుగ్గారం గ్రామస్తులు పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం-2005 ను అనుసరించి అనేక దరఖాస్తులు, అప్పీళ్లు, ఫిర్యాదులు చేశామన్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ లో కూడా కేసులు వేశామన్నారు. ఇట్టి పూర్తి సమాచారం ఇవ్వాలని గౌరవ సమాచార కమీషన్ ఆర్డర్ (తీర్పు) కూడా జారీ చేసిందన్నారు. అయినా అధికారులు, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఇవ్వాల్సిన సమాచారం నేటికీ ఇవ్వలేదన్నారు. ఏకంగా సమాచార కమీషన్ ఆర్డర్ (తీర్పులను) కూడా పంచాయతీ అధికారులు, ఉన్నతాధికారులు భే ఖాతార్ చేశారని ఆరోపించారు. అధికారులు సమాచారం ఇవ్వకుండా లో-లోపల వాస్తవాలను, నిధుల దుర్వినియోగాన్ని కప్పిపుచ్చారని ఆరోపించారు. ఎక్కడెక్కడ నిధులు దుర్వినియోగం అయ్యాయో గ్రహించి మరోసారి జిల్లా కలెక్టర్ కు తేది: 09-05-2022న 16 ఫిర్యాదులు చేశామన్నారు. వీటిపై గత మంగళవారం అనగా తేది: 28-06-2022న డిఎల్పీవో విచారణ చేపట్టారని సూచించారు. 16 ఫిర్యాదు లకు క్షేత్రస్థాయిలో రెండు పిర్యాదులపై మాత్రమే విచారణ జరిగిందన్నారు. బావి త్రవ్వకున్నా పాత బావికే మళ్లీ బిల్లులు ఎత్తినట్లు, బోర్ వేయకున్నా పాత బోర్ కే మళ్లీ కొత్తగా బిల్లు ఎత్తినట్లు ప్రజా క్షేత్రస్థాయి విచారణలో బహిర్గతమైనదని పేర్కొన్నారు. వీటికి దొంగ ఎంబి రికార్డులు, దొంగ బిల్లుల రశీదులు, దొంగ/తప్పుడు తీర్మాణాలు కూడా సృష్టించి లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేశారని జిల్లా కలెక్టర్ ముందు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసారైనా అధికారులు స్పందించి మిగతా పనులన్నింటిపై, ఎత్తిన ప్రతి బిల్లుపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, కప్పల మల్లేష్, రాజన్న, రాజమల్లయ్య, ప్రశాంత్, లింగన్న, రాగన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** ప్రజల సమస్యలపై స్వీకరించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జనగామ జిల్లా కేంద్రం అంబబావి ప్రాంతానికి చెందిన గాదార్ల వెంకటరెడ్డి తన దరఖాస్తును అందిస్తూ ధరణిలో భూముల సర్వే నెంబర్లు పట్టాదారు పేర్లు సరి చేయించాలని విజ్ఞప్తి అందజేశారు. బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన పోలోజు బ్రహ్మచారి, ఆనంద్ లు తమ పేరు మీద భూమి ఉన్నప్పటికీ ఆక్రమించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపల్లి మండలం మండల గూడెంకు చెందిన చింతకాయల వెంకటరాజం తను 2019లో భూమి కొనుగోలు చేశానని పుస్తకాల్లో నమోదయిందని తనకు విక్రయించిన వారి పేరు పైనే భూమి నమోదు అయిందని కాస్తు లో మేమున్నమని తగు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. అదే మండలంలోని మండల గూడెంకు చెందిన మేడిపల్లి కృష్ణ తన దరఖాస్తుల అందిస్తూ తన తండ్రి మృతి చెందిన దాని తండ్రి పేరు పై ఉన్న భూమి పై వారసత్వ హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కొడకండ్ల మండలం రామన్నగూడెం కు చెందిన దివ్యాంగుడు యాట లక్ష్మణ్ తాను స్వయం ఉపాధితో జీవిస్తున్నానని బ్యాటరీ సైకిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి



చేశారు. ఈ సందర్భంగా కలెక్షన్ మాట్లాడుతూ.... దరఖాస్తులు అన్ని సమగ్రంగా పరిశీలించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ గ్రీవెన్స్ డే లో ఆదరపు కలెక్టర్ లు భాస్కరరావు అబ్దుల్ హమీద్ జడ్పీ సీఈఓ విజయలక్ష్మి డిఆర్డిఎ పిడి రాంరెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయి చావు కారణమైన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ జూలై 04 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణంలో అమ్మాయి చావు కారణమైన న్యూ మిలియన్ స్కూల్ యాజమాన్యం మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్లు మల్యాల రాకేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని న్యూ మిలీనియం స్కూల్లో 9వ తరగతి చదువుతున్న స్టూడెంట్ ఆదివారం తెల్లవారుజామున హాస్టల్ రూమ్ లో అనుమానాస్పద స్థితిలో చనిపోయింది దీనిపై పోలీసులు ఎలాంటి ఫిర్యాదు అందలేదు విద్యాశాఖ అధికారులు మాత్రం ఘటనపై విచారణ జరుపుతున్నామని నామమాత్రంగా వ్యవహరించడం సిగ్గుచేటు వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన అలేఖ్య అనే అమ్మాయి న్యూ మిలన్ స్కూల్లో 9వ తరగతి చదువుతోంది. పాఠశాలలో ఉన్నటువంటి యాజమాన్యం అమ్మాయిని కావాలనే ఫీజుల పేరిట చంపారమే ఆరోపణలు వెలువెత్తుతున్న అధికారులు స్పందించకపోవడంపై కరీంనగర్లోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అమ్మాయి చనిపోయిన కూడా అక్కడ ఉన్నయాజమాన్యం కనీస పట్టింపు లేకుండా అమ్మాయి ఫిడ్స్ తో చనిపోయిందని పక్కదోవ పట్టించడం పై అధికారులు కనీసం స్పందించకపోవడం న్యూ మిలీనియం యాజమాన్యం ఎంపీపీ కావడం వల్ల అధికార బలంతో విద్యార్థి చావును కూడా లెక్కచేయకుండా రాజకీయం చేయడాన్ని ప్రేక్షక పాత్ర వహిస్తున్నటువంటి అధికారులు ఇయాల తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల స్థితి అమ్మాయిల స్థితి ఏ విధంగా



ఉందనేది అద్దం పట్టినట్లు కనిపిస్తుంది. ఇకనైనా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలతో కొమ్ము కాయడం మానుకొని అనుమానస్పద మృతి కి కారణమైన అమ్మాయి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి అదేవిధంగా పాఠశాల యజమాన్యం మీద విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎబివిపి డిమాండ్ చేస్తుంది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య సమితి సభ్యులు నైతం మహేష్, నగర కార్యదర్శి, జిల్లా, విభాగ్ మహిళా కన్వీనర్లు సౌమ్య, ప్రవళిక, నగర జోనల్ ఇన్చార్జులు విష్ణు, దాడి అజిత్ నగర సంయుక్త కార్యదర్శి నందు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దివ్య, నితీష్, శ్రీ వర్ధన్, అరుణ్, నాగరాజు, పునీత్ తదితర కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగాల ఘనపురం మండలంలో పర్యటించిన సంగాల యార్మియా



**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండల కేంద్రంలో వై.ఎస్.ఆర్. తెలంగాణ పార్టీ మండల అధ్యక్షులు దేవరాజు ఆంజనేయులు ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కో ఆర్డినెటర్ సంగాల యార్మియా పార్టీ బలోపేతానికి సోమవారం లింగాలఘనపురం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా యార్మియా లింగాల ఘనపురం మండల కేంద్రం, బండ్లగూడెం, గుమ్మడవెల్లి గ్రామాలను పర్యటించి ఇంటింటికీ వైస్సార్ తెలంగాణ పార్టీ అనే కరపత్రాలను పంపిణీ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 104 , 108 , ఆరోగ్య శ్రీ , రైతుల రుణమాఫీ , ఇందిరమ్మ ఇండ్లు , నిరుద్యోగులకు ఉపాధి , ఫీజు రియంబర్స్మెంట్ , పలు సంక్షేమ పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లారు. వైఎస్ఆర్ పాలన తిరిగి తెలంగాణ ప్రజలకు అందించడమే వైస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా యూత్ అధ్యక్షులు ఊరడి శ్రీనివాస్, జిల్లా ఐ.టి వింగ్ అధ్యక్షులు మేడ ప్రశాంత్, లింగాల ఘనపురం మండల యూత్ అధ్యక్షులు మహేశ్వరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కవులకు పారితోషికం వెంటనే ఇవ్వాలి

ప్రజావాణి లో కలెక్టర్ కు వినతిపత్రం

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** జూన్ 02 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులకు పారితోషికం ఇవ్వాలని కోరుతూ కవిసమ్మేళనం నిర్వాహక కమిటీ సభ్యులు ప్రజావాణిలో జిల్లా కలక్టర్ సి.హెచ్. శివలింగయ్య కు సోమవారం వినతిపత్రం అందజేశారు. సమ్మేళనంలో పాల్గొన్న కవులకు గౌరవ పారితోషికంగా రెండు వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ విడుదల చేసిన లేఖలో సవివరంగా తెలియజేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో





కవులకు మంచి గౌరవం, గుర్తింపు ఇచ్చారు కానీ జనగామ జిల్లాలో కవులకు అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనాటి కార్యక్రమంలో కవులకు కనీసం టీ కూడా తెప్పించలేని పరిస్థితిలో జిల్లా యంత్రాంగం ఉండటం బాధకరమన్నారు. ఇతర జిల్లాలలో కలెక్టర్లు, జిల్లా యంత్రాంగం కవి సమ్మేళనం కన్నుల పండుగలా నిర్వహించారని, కవులకు సన్మానాలు, సత్కారాలు, శాలువాలు, భోజనాలు పెట్టి ప్రభుత్వం ఇచ్చే 2వేల రూపాయలతో పాటుగా ఇంకొంత అదనంగా కలిపి 3 వేల రూపాయలు ఇచ్చి కవులను ఆదరించి, గౌరవించి, ప్రేమించారు .కానీ జనగామ జిల్లా అందుకు విరుద్ధంగా జరిగిందని వివరించారు. గౌరవ పారితోషికం ఇచ్చే తేదీని వెంటనే ప్రకటించాలని,గౌరవ పారితోషికం కలెక్టర్ చేతుల మీదుగా ఇప్పించాలని, నూతన కలెక్టర్ కార్యాలయంలోనే పారితోషిక పంపిణి నిర్వహించాలని కోరారు. కలక్టర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చినవారిలో కవులు జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్, లగిశెట్టి ప్రభాకర్, మాన్యం భుజేందర్, జంగ వీరయ్య, చిలుమోజు సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

**హుస్నాబాద్ జూలై 04 (ప్రజామంటలు):** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ రాష్ట్ర ప్రజలపోరాట స్పూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక, తెలంగాణ రైతాంగ



సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 76 వ వర్ధంతి వేడుకలు హుస్నాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం దొడ్డి కొమురయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు ఐలయ్య, ఉపాధ్యక్షులు సుంచు యాదగిరి, ప్రధాన కార్యదర్శి తోట అశోక్, కోశాధికారి మేకల ఓదయ్య, సభ్యులు బీరయ్య, సది, బాపు రాజు, శ్రీను, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి వ్యూహాలను పసిగట్టడం కష్టమే !

వాజ్‌పేయ్,అద్వానీల కాలంలో అంటే..వారి నాయకత్వంలో ఉన్న భారతీయ జనతాపార్టీకి నేటి బిజెపికి స్పష్టమైన తేడా ఉంది. నాడు వారు అంచెలంచెలుగా ఎదిగేందుకు ఉన్న మార్గాల్లోనే పయనించారు. అలాగే పార్టీని ముందుకు నడిపించారు. విలువల రాజకీయాలను వంటిబట్టించుకున్నారు. కానీ..నేటి నాయకత్వం తీరు అలా లేదు. ఈ విషయం గత ఎనిమిదేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఎందుకంటే నేటి బిజెపికి స్పష్టమైన ఎజెండా ఉంది. ఆ ఎజెండాను ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలోనే వారి కార్యక్రమాలు ఉంటు న్నాయి. నరేంద్ర మోదీ, అమిత్ షాల వ్యూహంతో అనేక రాష్ట్రాలలో బీజేపీ అనూహ్యంగా పుంజుకుంది. త్రిపుర సహా అన్ని ఈశాన్య రాష్ట్రాలలో ఆ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. పశ్చిమ బెంగాల్‌లో బలమైన ప్రతిపక్షంగా ఎదిగింది. కమ్యూనిస్టుల ప్రాబల్యం ఉన్న పశ్చిమ బెంగాల్‌లో ఈ పరిస్థితి రావడం ఆశ్చర్యమే. అయినా అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో అధికారంలోకి రావడం సాధ్యమేనని కమలనాథులు భావిస్తున్నారు. బీజేపీ విషయంలో కేసీఆర్ దుందుడుకు పోకడలు కూడా ఇందుకు ఉపకరించే విధంగా ఉన్నాయి. బీజేపీతో కేసీఆర్ ముఖాముఖి తలపడటం వల్ల ఆ పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉంది. ఎందుకంటే ఇప్పుడున్న స్థితిలో కెసిఆర్‌కు ఉన్న అవినీతి ముద్ర చాలు... ఆయనపై చర్య తీసుకోవడానికి. దీనిపై ఎంతగా యాగీ చేసినా అవకాశం వస్తే కెసిఆర్‌ను బిజెపి వదలదు. కాబట్టి హైదరాబాద్‌లో బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలు కావచ్చు.. మోడీ విజయసంకల్ప సభ కావచ్చూ.. దాని వెనక పెద్ద ఎజెండా ఉండే ఉంటుంది. అందుకే వారు చేయదల్చుకున్నదే చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. వారి వ్యూహాలు పసిగట్టామని ఎవరైనా అనుకుంటే పొరపాటే. కెసిఆర్ జాతీయ రాజకీయాల గురించి మాట్లాడి ప్రశ్నలు సంధిస్తే దానికి మోడీ ఎందుకు జవాబు చెబుతారు. అలాగే నీ ఎజెండా నీకు ఉన్నప్పుడు..బిజెపి ఎజెండా బిజెపికి ఉంటుందని గుర్తిస్తే మంచిది. మేం వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదని మంత్రులు నోరు పారేసుకుంటే సరిపోదు. తెలంగాణలో లేదా ఆంధ్రాలో సిఎంలు ప్రజాస్వామ్య యుతంగా లేరు. వారి పాలన ప్రజాస్వామ్య బద్ధంగా సాగడం లేదు. విపక్షాలకు లేదా చట్టసభలకు జవాబు దారీగా ఉండడం లేదు. విపక్షలు వేసిన ప్రశ్నలకు ఒక్కదానికి కూడా సమాధానం రాదు. ఇంత నిరంకుశంగా ఉంటున్న నేతలు మోడీని నిరంకుశుడని అనడానికి లేదు. తెలంగాణలో వారు పాగా వేయాలనుకుంటు న్నారు. ఆంధ్రాలోనూ పాగా వేయాలనుకుంటున్నారు. వారి ప్రస్థానం చూస్తే వారు మెల్లగా పావులు కదుపుతున్నారు. అలా కదిపినట్లుగా కూడా తెలియకుండా చేస్తున్నారు. వారి రాజకీయ కార్యకలా పాలు కూడా అలాగే ఉన్నాయి. ఈ క్రమంలో ఎపి సిఎం జగన్ తెలివిగా తనపై కేసుల రచ్చ లేకుండా చేసుకునే క్రమంలో కేంద్రంతో లోపాయకారి ఒప్పందంతో సాగుతున్నారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ రాజీపడ్డా.. బిజెపి రాజీపడలేదని తెలుస్తోంది. తెలంగాణలో కెసిఆర్ దుందుడుకు చర్యలపై బిజెపి కూడా దూకుడుగా ఉంది. అందుకే ఓ ఎజెండాతో వారు ఇక్కడ సమావేశాలు నిర్వహించారు. తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యమని ప్రకటించారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కూ, భారతీయ జనతా పార్టీకి మధ్య యుద్ధం పరాకాష్ఠకు చేరుకుందనే చెప్పాలి. తెలంగాణపై కన్నేసిన బీజేపీ, తమ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్వహించడంలో దాని ఆంతర్యం కనిపిస్తోంది. ఈ సమావేశాల్లో పాల్గొనడానికి వచ్చిన బీజేపీ ప్రముఖులు రెండు రోజులుగా తెలంగాణలోని పలు నియోజక వర్గాలను చుట్టేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో



వ్యక్తిగత వైరం పెట్టుకున్న కేసీఆర్ కూడా ఎక్కడా తగ్గలేదని నిరూపించుకున్నారు. పోటీగా రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా సమావేశం అట్టహాసంగా నిర్వహించింది. కెసిఆర్‌పై ఘాటుగానే నేరుగానే విమర్శలు గుప్పించారు. ప్రశ్నలు సంధించారు. జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే బిజెపి వారు ఇంకా తెలివిగల వాళ్లు కనుక అసలు సమాధానం కాదుకదా, కెసిఆర్ ప్రస్తావన లేకుండానే మోడీ ప్రసంగం సాగించారు. మిగతా వారు సవాళ్లు విసిరినా మోడీ పల్లెత్తు మాట మాట్లాడకుండా కెసిఆర్‌ను చులకన చేశారు. ఎందుకంటే మోడీని కనీసం ప్రధానిగా కూడా గౌరవించాలన్న సంస్కారాన్ని కెసిఆర్ ప్రదర్శించలేదు. నరేంద్ర మోదీని టార్గెట్‌గా పెట్టుకొని ఆయనపై ప్లెక్సీ వార్‌కు తెరలేపారు. పార్టీల మధ్య ఉండాల్సిన రాజకీయ వైరం వ్యక్తుల మధ్య శత్రుత్వానికి దారి తీసింది. ప్రధానమంత్రిగా మోదీని గుర్తించడానికి కూడా కేసీఆర్ ఇష్టపడటం లేదు. అందుకే ఆయనకు స్వాగతం పలకలేదు. కేసీఆర్ లక్ష్యం ఏమైనప్పటికీ భారతీయ జనతా పార్టీని ఆయన ప్రధాన ప్రత్యర్థిగా ప్రకటించుకుని పోరాడాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో జాతీయ కార్యవర్గ సమావేశాల నిర్వహణ వల్ల బీజేపీకి తెలంగాణలో ఎంత ప్రయోజనం కలుగుతుందో తెలియదు గానీ కేసీఆర్ పోకడల వల్ల ఇప్పుడు తెలంగాణలో బిజెపి మాత్రం పాపులర్ అవుతోంది. ప్రతి ఒక్కరి నోటి వెంటా బీజేపీ పేరు వినిపిస్తోంది. అదే సమయంలో తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్న కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని ప్రధాని నరేంద్ర మోదీ కూడా పట్టుదలగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఎపిలో చంద్రబాబును గద్దె దించేందుకు చేసిన ప్రయత్నాలు బయటకు కనిపించకున్నా.. అందులో బిజెపి హస్తం స్పష్టంగా ఉంది. లేకుంటే జగన్ ఒక్కడే తన ఛరిష్మాతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేంత సీన్ లేదు. ఆ విషయం జగన్‌కు కూడా బాగా తెలుసు. చంద్రబాబును గద్దె దించే క్రమంలో వెంకయ్యనాయుడును ముందుగా రాజకీయాలకు దూరంచేశారన్నది అందరికీ తెలుసు. అలాగే ఇప్పుడు తెలంగాణలో కేసీఆర్‌ను గద్దె దించడం కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి మోడీ, అమిత్ షాలు ఎంతకైనా సిద్ధపడడానికి వెనకాడబోరు. రాజకీయంగా విభేదించాల్సిన చోట వ్యక్తిగత వైషమ్యాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిణామం రాజకీయాల్లో మంచిది కాదు. అయినా ముందుగా కేసీఆర్ కాలుదువ్వారు. ఫలితాన్ని అనుభవించాల్సింది కూడా ఆయనే. ప్రధాని మోదీ మనస్తత్వం తెలిసిన వారు ఆయనతో వ్యక్తిగత వైరం పెట్టుకోవడానికి జంకుతారు. శివసేన అధినేతగా ఒక వెలుగు వెలిగిన ఉద్ధవ్ ఠాక్రేకు ఏమి జరిగిందో మహారాష్ట్రలో చూస్తున్నాం. శివసేనను అడ్రస్ లేకుండా చేయగలిగారు. చేతికి మట్టి అంటకుండా పథకరచన సాగిందంటే అర్థంచేసుకోవచ్చు. తెలంగాణలోనూ అదే అమలుచేస్తారు. కెసిఆర్‌కు తెలియకుండానే గోతి తీస్తారని గుర్తించాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# స్ఫూర్తి..!

ఆరాధ్య ప్రభుత్వపాఠశాలలో ఆరవతరగతి చదువుతోంది. ప్రతీ రోజు ఆమెను బడిలో దిగపెట్టడం.. తిరిగి ఇంటికి తీసుకు రావడం ఆమె తాతగారైన శేఖరయ్య దినచర్యలో ఒక భాగంగా మారింది.

శేఖరయ్య తెలుగు పండితునిగా పదవీ విరమణ అనంతరం తన ఒక్కగానొక్క కుమారుడు కుమారస్వామి ఇంట్లో ఉండాల్సి వచ్చింది. భార్య ఏడాది క్రితమే కాలం చేసింది. కొడుకు, కోడలు అభ్యర్థనలను కాదనలేక పోయాడు. ముద్దుల మనుమరాలు ఆరాధ్య కోసమైనా రాక తప్పలేదు.

శేఖరయ్యకు బాలసాహిత్యంలో మంచి పేరు ఉంది. పలు పత్రికలలో అతని కథలు ప్రచురితమయ్యాయి. ఆరాధ్యను గూడా రచయిత్రిగా తీర్చిదిద్దాలని వారి ఆశయం. కొడుకు, కోడలు కోరికను అర్థం చేసుకున్న శేఖరయ్య తన అనుభవాన్నంతా రంగరించి ఆరాధ్యకు ఆకట్టుకునేలా రాత్రి పడుకునే ముందు కథలు చెప్పడం ఆరంభించాడు. సాహిత్య రుచి చూపించాడు.

రెండు సంవత్సరాలు గడిచాయి. ఆరాధ్య తొమ్మిదవ తరగతిలో అడుగు పెట్టింది. గత వేసవి సెలవుల్లో ఆరాధ్య వ్రాసిన నాలుగు కథలు వివిధ పత్రికల్లో అచ్చయ్యాయి. కుమారస్వామి దంపతులు ఆనందంతో ఉప్పొంగి పోయారు. సాహిత్యపరంగా ఆమెలోని ఉన్నతి చూసి తన కృషి ఫలమిస్తున్నందుకు శేఖరయ్య సైతం సంతోషించాడు.

ఆరోజు ఉదయం ఆరాధ్యను తీసుకొని పాఠశాలకు బయలుదేరాడు శేఖరయ్య. ఒక వీధిలో కూరగాయలు అమ్మే వ్యక్తిని చూసి నిశ్చేష్టురాలయ్యింది ఆరాధ్య. అతను తలపై కూరగాయలబుట్ట పెట్టుకొని ఒక చేత్తో పట్టుకున్నాడు. రెండు కాళ్ళు చచ్చుపడి పోయాయి. తోటకూర కాడల్లా ఉన్న కాళ్ళకు గుడ్డ పీలికలు చుట్టుకున్నాడు. మరో చెయ్యిని నేలపై ఆన్చి, ఆసరాగా చేసుకుని ముందుకు ప్రాకుతున్నాడు. అదృశ్యం చూడగానే ఆరాధ్య కళ్ళు చెమ్మగిల్లాయి.

"తాతయ్యా..! పాపం అతన్ని చూడు" అంటూ శేఖరయ్యను ఒడిసి పట్టుకుని బావురుమంది. శేఖరయ్య మనుమరాలి భుజాన్ని తట్టుతూ ఉపశమన వాక్యాలు పలికాడు.

"ఆరాధ్యా నీమనసు ఎంత సున్నితం తల్లీ..!" అంటుంటే అతని కళ్ళల్లో నీళ్ళు నిండుకున్నాయి. గద్గద స్వరంతో "ఇలాంటి వారు ప్రపంచంలో చాలా మంది ఉన్నారమ్మా.. అతని పేరు ఆనంద్. బడి నుండి తిరిగి వచ్చేటప్పుడు అతని ఇంటికి వెళ్దాం" అంటూ ఆలస్యమవుతోందన్నట్టు బడి వైపు కదిలాడు శేఖరయ్య. ఆరాధ్య భారంగా అడుగులు వేస్తూ అనుసరించింది.

సాయంత్రం ఇరువురు కలిసి ఆనంద్ ఇంటికి వెళ్ళారు. ఆనంద్ చిత్రలేఖనంలో మునిగి ఉన్నాడు. కిత్తనార గుడ్డ మీద ప్రకృతి అందాలను ఒలుకబోస్తున్న బొమ్మను చూసి ఆశ్చర్యపోయింది ఆరాధ్య. "ఆనంద్.. ఈమె నామనుమరాలు ఆరాధ్య" అంటూ పరిచయం చేశాడు శేఖరయ్య. "నమస్కారం అన్నయ్యా" అంటూ



వినయంగా రెండు చేతులు జోడించింది ఆరాధ్య.

ఆనంద్ ప్రతినమస్కారం చేశాడు. ఈమధ్యనే తన తల్లిదండ్రులు కోవిడ్ మూలాన గతించారని.. తానొక అనాథనని క్లుప్తంగా పరిచయం చేసుకున్నాడు. తాను గీచిన బొమ్మలను చూపించాడు. ఒక బొమ్మను తన చేతుల్లోకి తీసుకొని "అన్నయ్యా.. ఈబొమ్మ నాకు కావాలి" అంటూ డబ్బులివ్వమన్నట్టు తాతయ్య వంక చూసింది. శేఖరయ్య డబ్బు ఇవ్వబోతుంటే ఆనంద్ సున్నితంగా తిరస్కరించాడు.

"తాతగారూ.. ఆరాధ్య నన్ను ఆప్యాయంగా అన్నయ్యా అని పిలిచింది. మొదటిసారిగా ఇంటికి వచ్చింది. నా బహుమతిగా తీసుకో చెల్లెమ్మా.. మరో సారి డబ్బు తీసుకుంటాను" అంటూ చిరునవ్వు నవ్వాడు.

"తప్పకుండా తీసుకోవాలి" అంటూ చేతిలో చెయ్యి వేయించుకుంది ఆరాధ్య.

ఆరాత్రి నికోలస్ జేమ్స్ వుయిచిచ్ అనే వ్యక్తి విజయ గాథను వివరించాడు. అతని మీద ప్రముఖ రచయిత్రి శ్రీమతి సమ్మెట ఉమాదేవిగారు వ్రాసిన 'నిక్ అంటే ప్రేరణ' అనే నవలను చూపించాడు. అతనికి కాళ్ళూ, చేతులూ లేవని ప్రపంచంలో పేరు గాంచిన స్ఫూర్తిదాయక వక్త అని తెలుసుకుంది. అదే రాత్రి నవల సాంతం చదవడం పూర్తి చేసింది ఆరాధ్య

ఓఓఓ

ఆరోజు ఆరాధ్య చదివే పాఠశాల వార్షికోత్సవం. సభాప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. సభ సాయంత్రం ఆరు గంటలకు ఆరంభమయ్యింది. కార్యక్రమాల అనంతరం బహుమతుల ప్రదానం అని ప్రధానోపాధ్యాయుడు ప్రకటించగానే దాని కోసమే వేచి ఉన్నట్టు సభ యావత్తు సముద్రపు తరంగాలలా ఎగిసి, ఎగిసి పడసాగింది.

"ఈ సంవత్సరపు వేడుకలో ఒక ప్రత్యేకత ఉంది. మన జిల్లా మహిళామండలి నవలల పోటీ నిర్వహించడం. ఇది కేవలం పిల్లల కోసం పిల్లల చేత నిర్వహించిన నవలల పోటీ" అంటూ ఫలితాలు ప్రకటించవలసినదిగా మహిళా మండలి అధ్యక్షురాలైన శ్రీమతి శారదమ్మ గారిని వేదిక పైకి ఆహ్వానించాడు ప్రధానోపాధ్యాయుడు. సభలో ఉత్కంఠ మొదలయ్యింది.

శారదమ్మ అతికించిన లిఫాఫ మూతి చించి ఫలితాల కాగితం బయటకు తీసింది. గొంతు సవరించుకొని.. "ఈనాడు అధికంగా బహుమతులు అందుకున్న మన చిన్నారి ఆరాధ్య వ్రాసిన 'అంగవైకల్యం అవరోధం కాదు' అనే నవలకు ప్రథమ బహుమతి" అంటూ ప్రకటించింది. సభలో కరతాళ ధ్వనులు మిన్నంటాయి. "లక్ష రూపాయల నగదు బహుమతిని అందుకోడానికి వారి కుటుంబ సభ్యులు వేదిక మీదకు రావాలి" అని వినమ్రంగా విన్నవించింది. అంతా వేదికనెక్కారు. అక్షధను తన స్పందన తెలియజేయాలని కోరింది శారదమ్మ.

ఆరాధ్య ఏమాత్రమూ తడుముకోకుండా సభను సంభోదించి.. తన మనసులోని మాటను బయట పెట్టింది.

"ఈ నవల వ్రాయడానికి ప్రోత్సహించింది ప్రముఖ బాలసాహితీవేత్త శేఖరయ్య మాతాతగారు. ఆనంద్ నాకు సోదర సమానుడు. అన్నయ్య అనుమతితో అతని ఆత్మకథనే నవలగా వ్రాశాను. అన్నయ్య గొప్ప చిత్రకారులు కూడా. మా అమ్మా, నాన్న అనుమతితో.. మా తాతగారి చేతుల మీదుగా నాబహుమతిని అన్నయ్యకు అందజేయాలని కోరుకుంటున్నాను" అంటూ ఆనంద్ ను వేదిక మీదకు రావాలని వేడుకుంది.

ఆనంద్ స్వయంగా వేదికనెక్కేంత వరకు సభలోని వారంతా నిలబడి కరతాళధ్వనులు మోగిస్తూనే ఉన్నారు. ఓ

–చెన్నూరి సుదర్శన్,
హైదరాబాదు– 94405 5874

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ

## జూలై 5...రావూరి భరద్వాజ జయంతి

ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మూడో తెలుగు రచయిత రావూరి భరద్వాజ. ఆయన కన్నా ముందు ఈ అవార్డు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు, డాక్టర్ సి. నారాయణరెడ్డికి ఈ అవార్డు లభించింది. భరద్వాజ 2011లో త్రిపురనేని గోపీచంద్ పురస్కారాన్ని, 2009లో లోక్ నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారాన్ని, 2012లో జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్నారు.

రావూరి భరద్వాజ (జూలై 5, 1927 – (అక్టోబరు 18, 2013) తెలుగు లఘు కథా రచయిత, నవలా రచయిత, రేడియోలో రచయితగా పేరు తెచ్చు కున్నారు. గొప్ప భావుకుడైన తెలుగు కవి, రచయిత. రావూరి భరద్వాజ 37 కథా సంపుటాలు, 17 నవలలు, 6 బాలల మినీ నవలలు, 5 బాలల కథా సంపుటాలు, 3 వ్యాస, ఆత్మ కథా సంపుటాలు, 8 నాటికలు, ఐదు రేడియో కథానికలు రచిం చారు. ఈయన బాల సాహిత్యంలో కూడా విశేషకృషి సలిపారు. సినీ పరిశ్రమలో తెరవెనుక జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రీకరించిన పాకుడు రాళ్ళు నవల భరద్వాజ యొక్క ఉత్కృష్ట రచనగా పరిగ ణింప బడుతుంది. ఆయన రచనలలో జీవన సమరం మరో ప్రముఖ రచన.

తెలుగు రచనా ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడాయన. ఆడంబ రాలు లేని సాధారణ జీవితం ఆయనది. భరద్వాజకు దిగువ మధ్యతరగతి, పేదప్రజల భాషపై గట్టిపట్టు ఉంది. ఒక బీద కుటుంబంలో జన్మించిన భరద్వాజ కేవలం ఉన్నత పాఠశాల స్థాయి వరకే చదువు కున్నారు. ఆ తరువాత కాయకష్టం చేసే జీవితాన్ని ప్రారంభించారు. చిన్న తనంలో పొలాల్లో గడిపిన భరద్వాజ వ్యవసాయ కూలీల కఠినమైన జీవన పరిస్థితులను గమనించే వారు. అప్పుడే పల్లె ప్రజల భాష, యాస, ఆవేశాలు, ఆలోచనలు, కోపాలు, తాపాలు గమనించిన భరద్వాజ ఆ అనుభవాలను తర్వాత కాలంలో తన రచనలలో నిజమైన పల్లె వాతావరణాన్ని సృష్టించడానికి ఉపయోగించు కున్నారు. 2013 అక్టోబరు 18న రావూరి భరద్వాజ తిరిగిరాని లోకాలకు తరలి వెళ్ళారు.

రావూరి 1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపం లోని మోగులూరు (నాటి హైదరాబాదు సంస్థానంలోని) గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. తొలి నాళ్ళలో రావూరి భరద్వాజపై చలం ప్రభావం ఎక్కువగా ఉండేది. యుక్త వయసులోనే తెనాలిచేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేయటం ప్రారంభించారు. 1946లో నెల్లూరులోని జమీన్ రైతు వారపత్రిక సంపాదక వర్గంలో చేరారు. 1948లో దీనబంధు వారపత్రికకు బాధ్యులుగా ఉన్నారు. జ్యోతి,సమీక్ష, అభిసారిక, చిత్రసీమ, సినిమా, యువ పత్రికల్లో 1959వరకు కొన్నాళ్ళు ఫౌంటెన్ పెన్నుల కంపెనీలో సేల్స్‌మన్‌గా పని చేశారు. అక్కడ యజమాని అమానుషత్వాన్ని భరించలేక రాజీనామా చేసి కొన్నాళ్ళపాటు ఖాళీగా ఉన్నారు.

ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి



కేంద్రంలో 1959లో ప్రూఫ్ రీడింగ్ కళాకారునిగా చేరి చివరకు 1987లో ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా పదవీ విరమణ చేశారు. రావూరి భరద్వాజ గురించి చాలాకాలం పరిశోధన చేసి, రచనల గురించి సమగ్రమైన పరిశీలన చేసిన బొగ్గుల శ్రీనివాస్ ప్రకారం భరద్వాజ సుమారు 187 పైగా పుస్తకాలను వెలువరించారు, 500 పైగా కథలను 37 సంకల నాలుగా, 19 నవలలు, 10 నాటకాలు వ్రాశారు. భరద్వాజ తన తొలి కథ ఒకప్పుడును 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం మెండుగా ఉంది. చలాన్ని అనుకరిస్తూ ఈయన అనేక సెక్సు కథలు వ్రాశారు. త్వరలోనే సెక్సు కథలు వ్రాయటంలో అందెవేసిన చెయ్యి అనిపించు కున్నారు. అనేక పత్రికలు ఆ వ్యాసంగంలో ఈయన్ను ప్రోత్సహించాయి. ఏ మాత్రం సంకోచం, జంకు లేకుండా జీవనోపాధికై ఆయన అనేక కథలు వ్రాశారు.

1983లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందారు. నాలోని నీవు, అంతరంగిణి, ఒక ఏకాంతం, ఒకింత వేకువ కోసం వంటి కవితా సంకలనాలు రచించారు. భరద్వాజ రచించిన కౌముది, హిందీ, గుజరాతీ భాషల్లోకి అనువాద మైంది. ఆత్మగతం, బానుమతి, దూరపు కొండలు, జీవనాడి, మనోరత్నం, నీరు లేని నది, సశేషం, స్వప్న సీమలు, స్వర్ణ మంజరి వంటి 11 నాటకాలు రచించారు. బాల సాహిత్యానికి సంబంధించి 33 పుస్తకాలు రచించారు. పిల్లల కోసం ఏడు నవలలు రాశారు. విచిత్రమైన మానవ భావోద్వేగాలే ప్రధానాంశాలుగా కథలు వ్రాసే భరద్వాజ శైలి సరళమైనది. పాత్ర చిత్రీకరణలో, ఒక సన్నివేశాన్ని పరిచయం చేయటంలో రావూరి భరద్వాజకు ఉన్న ప్రజ్ఞ అద్భుత మైనది.

రావూరి భరద్వాజ పేరు ప్రఖ్యాతులు తెచ్చిన రచనల్లో ముఖ్యమైనది, చలనచిత్ర పరిశ్రమను వస్తువుగా చేసుకొని తెలుగులో వెలువడిన మొట్ట మొదటి నవల పాకుడు రాళ్లు. భరద్వాజ దీనికి మాయ జలతారు అని నామకరణం చేశారు. అయితే శీలా వీర్రాజు పాకుడురాళ్లు అనే పేరు పెట్టాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ, ముదిగొండ సుబ్రహ్మణ్య శర్మల ప్రోత్సాహంతో రావూరి భరద్వాజ తాను అంతకు ముందే రాసిన 'పాలపుంత' అనే ఓ పెద్ద కథని పాకుడురాళ్లు నవలగా రాశారు. మూడు సంవత్సరాల పాటు కృష్ణా పత్రికలో ధారా వాహికగా వెలువడిన పాకుడురాళ్లు నవలపై శ్రీకృష్ణదేవ రాయ, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరగడం విశేషం.

రావూరి భరద్వాజకు 1980లో ఆంధ్ర విశ్వ విద్యాలయం, 1987లో జవర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, 1991లో నాగార్జున విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసి గౌరవించాయి. 1980లో కళాప్రపూర్ణ – ఆంధ్ర విశ్వవిద్యాలయం,1983లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, 1985లో సోవియట్ భూమి నెహ్రూ పురస్కారం ఇనుక తెర వెనకకు లభించింది. 1987లో రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు,1987లో తెలుగు కళాసమితి కె.వి.రావు, జ్యోతిరావు అవార్డు, 1997లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాహిత్యలో విశిష్ట పురస్కారం, 2007లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న అవార్డు, 2008లో లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం, (వినూత్న సాహితీ ప్రక్రియ కల్పించినందుకు, డిసెంబరు 4 వ తేదీన ప్రకటించారు), 2011లో కేంద్ర సాహిత్య అకాడమీ, వంగూరి ఫౌండేషన్, గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారాలు లభించాయి. 2012లో జ్ఞానపీఠ అవార్డు తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన బహుముఖమైన కృషికి దక్కింది



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## అగ్నిపథ్ పథకంపై పిటిషన్‌ను స్వీకరించిన సుప్రీం

న్యూఢిల్లీ,జూలై4: దేశవ్యాప్తంగా విమర్శలకు దారితీసిన అగ్నిపథ్ పథకంపై దాఖలైన పిటిషన్లను విచారించేందుకు సోమవారం సుప్రీంకోర్టు అంగీకరించింది. వచ్చేవారం దీనిపై వాదనలు విననున్నట్లు వెల్లడించింది. యువత సాయుధ బలగాల్లో స్వల్పకాలం సేవలందించే నిమిత్తం కేంద్రం గత నెల అగ్నిపథ్ పథకాన్ని తీసుకువచ్చింది. 17.5 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్కులు ఈ ఉద్యోగాలకు అర్హులు. అయితే ఈ ఏడాదికి ఆ పరిమితిని 23 ఏళ్లకు పెంచింది. ఎంపికైన వారు అగ్నివీరులుగా నాలుగేళ్లపాటు సేవలు అందిస్తారు. తర్వాత 25 శాతం మంది శాశ్వత కేడర్‌కు ఎంపికవుతారని చెప్పింది. మిగిలిన 75 శాతం మంది పెన్షన్ లేకుండా రిలీవ్ కానున్నారు. అయితే రిలీవ్ సమయంలో కేంద్రం వారికి కొంత మొత్తం ఇవ్వనుంది. కరోనా కారణంగా రెండేళ్లుగా సైనిక ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తోన్న అభ్యర్థులను ఈ ప్రకటన మెప్పించలేదు. దాంతో దేశవ్యాప్తంగా నిరసనలు, విమర్శలు వ్యక్తం



అవుతున్నాయి. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వైమానిక దళ అభ్యర్థుల తరఫున పిటిషన్ దాఖలైంది. ఆ అభ్యర్థులు ప్రస్తుతం శిక్షణ పొందారని, వారు అపాయింట్‌మెంట్ కోసం వేచి చేస్తున్నారని వారి తరఫు న్యాయవాది వెల్లడించారు. ఈ సమయంలో వారు ఉద్యోగంలో ఉండే కాలం.. 20 సంవత్సరాల నుంచి 4 సంవత్సరాలకు తగ్గిపోనుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. 'ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనిపై సాధ్యమైనంత త్వరగా విచారణ జరిపించండి. ఎంతోమంది అభ్యర్థుల జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి' అని అభ్యర్థించారు.

## ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా

హైదరాబాద్,జూలై4: తెలంగాణ కాంగ్రెస్ లో కోమటరెడ్డి బ్రదర్స్ రాజకీయ అడుగులు ఎటు పడుతున్నాయనే సస్పెన్స్ పార్టీ శ్రేణుల్లోనే కాదు వాళ్ల అభిమానులు, అనుచరులకు అయోమయాన్ని కలిగిస్తున్నాయి. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విషయంలో కాస్త క్లారిటీ వచ్చినప్పటికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విషయంలో మాత్రం ఇంకా సందిగ్ధం కొనసాగుతోంది. దానిపైనే ఆదివారం ఆయన తన సొంత నియోజకవర్గంలో స్పష్టత ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ సస్పెన్స్ క్రియేట్ చేశారు. తాను పార్టీ మారుతున్నట్లుగా వస్తున్న వార్తలు అవాస్తవమని ఖండించిన రాజగోపాల్‌రెడ్డి ప్రస్తుతానికి మాత్రం పార్టీ మారడం లేదన్నారు. అంటే రాబోయే ఎన్నికల్లోగా పార్టీ మారడం ఖాయమని ఆయన చెప్పకనే చెప్పినట్లుగా కనిపిస్తోంది. ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని చెప్పిన రాజగోపాల్‌రెడ్డి... అవసరాన్ని బట్టి ..టీఆర్ఎస్‌ను ఓడించే బలమైన పార్టీలో చేరుతానంటూ చెప్పుకొచ్చారు. అంతే కాదు ఒకవేళ పార్టీ మారాల్సి వస్తే నియోకవర్గంలోని ప్రతి కార్యకర్త, నాయకుడికి చెప్పి వాళ్లను ఒప్పించే వేరే పార్టీలో చేరతానంటూ మనసులో మాటను తేటతెల్లం చేశారు. రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే ప్రధాని మోదీ సభతో తెలంగాణ బీజేపీలో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. అందుకే ఆయన టీఆర్ఎస్‌ను ఓడించే పార్టీలో చేరుతానంటూ ఇన్‌డైరెక్ట్‌గా మెసేజ్ ఇచ్చారని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. అంతే కాదు అవసరాన్ని బట్టి తాను మునుగోడు అసెంబ్లీ నుంచి లేదంటే భువనగిరి ఎంపీ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతానంటూ చెప్పుకొచ్చారు. వెంకట్‌రెడ్డి సోదరుడు రాజగోపాల్‌రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు, సభలకు, కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. సొంత నియోజకవర్గంలో తన అనుచరులు, అభిమానులతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉంటూ తన ఫ్యూచర్ పాలిటిక్స్‌పై సరైన నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు సక్సెస్ కావడం, బీజేపీలో కొత్త జోష్ కనిపిస్తుండటంతో ఆయన రాజకీయ అడుగులు కమలదళం వైపే పడుతున్నాయని రాజగోపాల్‌రెడ్డి వర్గీయుల నుంచే వినిపిస్తోంది.

# ఎల్లలు లేని సేవకు నిలువుటద్దం...

# "స్కై ఫౌండేషన్"

- 207 వారాలుగా అనాధలకు అన్నదానం
- విరాళాలు లేకుండా సొంత డబ్బులతో నిర్వహణ
- అనాధ ఆశ్రమమే లక్ష్యంగా ముందడుగు..
- ఇప్పటివరకు వేలాది సేవా కార్యక్రమాలు..

సికింద్రాబాద్ జులై 04 (ప్రజామంటలు): ఒకటి కాదు రెండు కాదు...ఏకంగా గత 207 వారాలుగా సిటీలోని ప్రధాన రహదారుల ఫుట్ పాత్ లపై దుర్భర జీవితం గడుపుతున్న అనాధలు, అభాగ్యుల ఆకలిని తీర్చుతున్నారు పద్మారావునగర్ లోని స్కై ఫౌండేషన్ నిర్వాహకులు... రోడ్లపై సమయానికి తిండి లేక తలదాచుకోడానికి నీడ లేక వారు పడుతున్న నరక యాతనకు చరమ గీతం పాడాలని నిర్ణయించుకున్న స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా.వై.సంజీవ్ కుమార్ అనాధలు, యాచకుల కోసం ఓ అనాధ ఆశ్రమం నిర్మించడానికి సంకల్పించారు. అయితే అటు ప్రభుత్వం నుంచి ఇటు దాతల సహకారం లభించక అనాధ ఆశ్రమ నిర్మాణం కొంత ఆలస్యం అవుతోంది.



బడిలోని చిన్నారులకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు

చివరికి బ్యాంకు నుంచి రుణమైన తీసుకొని అనాధ ఆశ్రమం నిర్మిస్తానని చెబుతున్న సంజీవ్ కుమార్ స్కై ఫౌండేషన్ ప్రస్థానం గురించి ఇంటర్వ్యూ లో వివరించారు.

**ప్రశ్న: స్కై ఫౌండేషన్ ఎప్పుడు ప్రారంభించారు...విశేషాలు..ఏమిటీ..?**

సమాధానం: స్కై ఫౌండేషన్ 2012 లో ప్రారంభించాం. ప్రతి నెల క్రమం తప్పకుండా రెండవ మరియు నాల్గవ ఆదివారములు రోడ్ల పైన ఉన్న అనాధలకు, మతి స్థిమితం లేని వాళ్ళకి, ఆకలితో వున్నా అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తాము.

ఇప్పటికి హైదరాబాద్ లో 207 అన్నదాన కార్యక్రమాలు చేసాము, ఇదే స్ఫూర్తి గా జనగాం మరియు యాదాద్రి జిల్లాలలో కూడా అన్నదాన కార్యక్రమాలు ప్రారంభించాము. జనగాం లో 35, యాదాద్రిలో 30 అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

**ప్రశ్న: అన్నదాన కార్యక్రమాలతో పాటు ఇంకా ఏమేమి చేస్తారు..?**

సమాధానం: ప్రతి నెల మూడవ ఆదివారం మరియు ఐదవ ఆదివారములు పాత బట్టలు, పండ్లు, వాటర్ పాకెట్స్, బిస్కెట్ ప్యాకెట్స్ పంచుతాం. అనాధ శవాలని మార్చురీకి తరలిస్తాం. నిరుపేదలకు రక్తం అవసరం అయితే అందించే ఏర్పాటు చేస్తాం. ప్రతి ఎండాకాలంలో నగరంలోనే ట్రాఫిక్ కానిస్టేబుల్స్ కి అంబలి, మజ్జిక, పండ్లు అందజేస్తున్నాం. ప్రతి సంవత్సరము ఏదయినా ఒక గ్రామాన్ని తీసుకొని హరితహారం కార్యక్రమం నిర్వహించి, వివిధ రకాల మొక్కలను నాటుతాం.


గాయాలైన అనాధలకు ఫస్ట్ ఏయిడ్ చేస్తూ...

**ప్రశ్న: ఇంకా ఏ ఏ కార్యక్రమాలు చేస్తున్నారు.?**

సమాధానం: పాతవి వంటపాత్రలను మరియు ఇతర తదితర గృహ అవసర వస్తువులను సేకరించి నిరుపేదలకు పంపిణి చేస్తాం. ప్రతి సంవత్సరము జనవరి మొదటి తేదీన దిక్కు మొక్కు లేని అనాధలకు, మతి స్థిమితం లేని వాళ్లకు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమము నిర్వహించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తాము. ఉమెన్స్ డే సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను గుర్తించి స్కై ఫౌండేషన్ తరపున అవార్డ్స్ అందించడం జరుగుతుంది.

**ప్రశ్న: విద్యార్థుల కోసం ఏమేం కార్యక్రమాలను చేస్తున్నారు..?**

**సమాధానం:** ప్రతి సంవత్సరము రిపబ్లిక్ డే మరియు స్వాతంత్ర దినోత్సవము రోజు ఏదయినా ప్రభుత్వపాఠశాలను తీసుకొని ఉత్సవాలు పిల్లల మధ్యలో వేడుకలు జరుపుకొని వాళ్ళకి బుక్స్, ఆట వస్తువులు, ఇతర వస్తువులు అందజేస్తున్నాము. ప్రతి సంవత్సరము జనవరి 24వ తేదీన నేషనల్ గర్ల్ చైల్డ్ డే ప్రభుత్వ పాఠశాలలో జరిపి ఆ పాఠశాలకు


కరోనా లాక్ డౌన్ లో వలస వచ్చిన కార్మికులకు ఆహారం పంపిణీ

కావలసిన ఆట వస్తువులు, పిల్లలకు బుక్స్, మరియు స్టేషనరీ వస్తువులు ఇస్తాము, వాళ్ళకి రక్షణ, ఆహారము, జీవితము గురించి సలహాలు, సూచనలు ఇస్తాము.

ప్రతి సంవత్సరము జులై ఐదవ తేదీన ఏదయినా ఒక ప్రభుత్వా పాఠశాలని తీసుకొని అందులోని విద్యార్థులకి సామూహిక పుట్టినరోజు వేడుకలు చేస్తాము, పిల్లలకి ఆట వస్తువులు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్


దివ్యాంగ పిల్లలకు నిత్యవసరాల వస్తువుల పంపిణీ

అందచేస్తాం. అలానే ఫుట్ పాత్ ల మీద జీవనం సాగిస్తున్న వలస వచ్చిన వాళ్ళ పిల్లలకు సామూహిక పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తాము.

ప్రభుత్వ పాఠశాలలకు, పోలీస్ స్టేషన్స్ మరియు చెక్ పోస్ట్స్ లలో, బస్సు స్టాండ్ లలో మెడికల్ కిట్స్ పంపిణి చేస్తున్నాం. పండుగలకు ప్రత్యేకమైన వంటలు చేసి పేదవాళ్ళకి, అనాధలకు పంచుతాం.

**ప్రశ్న: సామాజిక సేవా కార్యక్రమాల గురించి చెప్పండి..?**

**సమాధానం:** ఓటర్ల దినోత్సవము, క్యాన్సర్ డే , పోలియో రోజులలో ప్రజలలో చెతన్యం కలిగేలా కార్యక్రమాలు చేస్తాము. భారతదేశంలో మొట్టమొదటిసారి కరోనా బారిన పడి వేల మంది చనిపోయారు. కరోనా వ్యాక్సిన్ ఆధార్ కార్డు మొబైల్ ఉన్నవాళ్ళకి మాత్రమే ఇచ్చారు. ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ లేని అభాగ్యులు ఎందరో వున్నారు వాళ్లకు వ్యాక్సిన్ అందించాలి అనే లక్ష్యంతో వ్యాక్సిన్ వచ్చిన రోజునుంచి రాష్ట్రము నుంచి కేంద్రానికి అనేక పర్యాయాలు ఉత్తరాలు రాస్తూ పలువురి ప్రముఖులను కలసి వినతిపత్రాలు ఇస్తూ నిరంతర కృషి చేసి ఆగష్టు 15 వ తేది 2021 వ తేదీన రోడ్ల పక్కన ఉన్న అనాధలకు, అభాగ్యులకు దేశంలో మొదటి సారిగా ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ గాని లేకుండానే వ్యాక్సిన్ ఇప్పించిన ఘనత ఒక్క స్కై ఫౌండేషన్ కే దక్కుతుందని చెప్పడానికి గర్వపడుతున్నాం ..మొదటి కరోనా సమయంలో జరిగిన లాక్ డౌన్ లో మొదటి రోజు నుంచి చివరి యాభై వ రోజు వరకు నిరంతర అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాము. కరోనా సమయంలో రోడ్ల పక్క దయనీయ స్థితులలో మూగా జీవాల పరిస్థితి. ఈ మూగా జీవాలకు ప్రతిరోజూ ఆహారం అందించాము. సినిమా పరిశ్రమలోని ఆర్టిస్టులకు, కళాకారులకు కూలీలులకు నిత్యావసర సరుకులు అందించాము. కరోనా వైరస్ పట్ల అవహగానా కలిగించే కార్యక్రమాలు నిర్వహించాము.

రెండవ కరోనా సాయంలోకూడా లాక్ డౌన్ లో మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు నిరంతర అన్నదాన కార్యక్రమాలతోపాటు అనే వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహించాము.

**ప్రశ్న: మీ సేవా కార్యక్రమాలకు అవార్డులు వచ్చాయా..?**

**సమాధానం:** కేవలం అవార్డులు, సన్మానాల కోసం మేము సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం లేదు. మేము చేస్తున్న నిస్వార్థ కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూస్తున్న పలు సంస్థలు మమ్మల్ని ఆహ్వానించి మాకు పలు అవార్డులను ప్రధానం చేశారు, లెక్క లేనన్ని సార్లు సన్మానాలు చేశారు.

ఇప్పటివరకు వివిధ సంస్థల నుంచి స్కై ఫౌండేషన్ 30 అవార్డ్స్ అందుకోవడం జరిగింది. వీటితో మా బాధ్యత మరింత పెరిగింది..

ఈ సేవ కార్యక్రమాలను అన్ని జిల్లాలకు విస్తరించి అనాథలను, మతి స్థిమితం లేని వాళ్ళని, నిరుపేదలను, ఆదుకోవాలి అనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాము. స్కై ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 1000 కి పైగా వివిధ సేవ కార్యక్రమాలు చేసాము. మా ( వై.సంజీవ కుమార్, ప్రెసిడెంట్, ఓ.పావని, వైస్ ప్రెసిడెంట్ ) ఇద్దరితో ప్రారంభించిన ఈ ఫౌండేషన్ లో ఇప్పటికి 550 మంది వరకు స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు వస్తున్నారు. స్టూడెంట్స్, సాఫ్ట్ వెర్ ఎంప్లాయిస్, మెడికల్ ప్రొఫెషన్స్,


అనాధల మధ్య స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

బిజినెస్ వాళ్ళు, ఇలా ఎంతో మంది వున్నారు. ప్రముఖ సినీ దర్శకుడు శేఖర్ కమ్ముల, ప్రముఖ సినీ నటులు గౌతం రాజు, కృష్ణుడు..మమ్ములను వెన్నంటి ప్రోత్సహిస్తున్నారు.

**ప్రశ్న: ఫౌండేషన్ కు ఆర్థికంగా ఎవరు సాయమందిస్తున్నారు..?**

**సమాధానం:** ఇంతవరకు ఎవరిని విరాళాల గురించి అడగలేదు.

నాది వివిద సేవలను అందించే కన్సల్టెన్సీ వ్యాపారము, ఈ కన్సల్టాన్సీ ద్వారా వచ్చిన అమౌంట్ మొత్తాన్ని ఈ స్కై ఫౌండేషన్ కి వినియోగిస్తాను. నాకు సహకారం గా ఈ ఫౌండేషన్ లో వైస్ ప్రెసిడెంట్ గా వున్న ప్రైవేట్ ఎంప్లాయి ఓ. పావని గారు ఆమెకి వచ్చిన జీతము లో 25 శాతం ఫౌండేషన్ కోసం వినియోగిస్తుంది.

నాది మహబూబ్ నగర్ జిల్లా వ్యాపార నిమిత్తము



ప్రెసిడెంట్ స్కై, డా.వై.సంజీవ్ కుమార్

హైదరాబాద్ వచ్చాను. ఒకానొక సందర్భం లో నాకు ఒక పూట భోజనం దొరకని పరిస్థితి. అన్ని అవకాశాలు వున్న నాకే ఒక పూట భోజనం దొరకలేదు. మరి రోడ్ల ప్రక్కల వున్న వీళ్ళ పరిస్థితి ఏంటి అనేది నా మనసులో వచ్చిన ఆలోచన.. ఏ రోజు అయినా, ఎప్పటికైన వీళ్ళను ఆదుకోవాలి అని, వారికి కొత్త జీవితం ప్రసాదించాలనేది మా లక్ష్యం..మా ఆశయం...ఆ ఆలోచనతో వచ్చిందే ఈ స్కై ఫౌండేషన్ ...మా సంకల్ప బలానికి ఆ దేవుడు..ఇటు సేవా భావం కలిగిన మానవతవాదులు సహకరిస్తారని ఆశిస్తున్నాం..

## నేటి నుంచి బల్కం అమ్మవారి కల్యాణ మహోత్సవాలు

### 5న కల్యాణం.. 6న రథోత్సవం

### బోనాల ఉత్సవాలకు రూ. 15 కోట్లు మంజూరు

హైదరాబాద్,జూలై4: హైదరాబాద్ లో నేటి నుంచి బల్కంపేట ఎల్లమ్మ కల్యాణాన్ని వైభవంగా నిర్వహిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ఆదివారం వివిధ శాఖల అధికారులతో కలిసి జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. 5న కల్యాణం..6న రథోత్సవం జరగనుంది. ఈనేపథ్యంలో.. మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు అమ్మవారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మూడు రోజుల పాటు ఎల్లమ్మ కల్యాణ వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు. అమ్మవారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఎల్లమ్మ కల్యాణాన్ని తిలకించేందుకు ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేయడంతోపాటు ప్రత్యక్ష ప్రసారం ద్వారా అమ్మవారి కల్యాణాన్ని చూసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కాగా.. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక కవర్లు అందజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎల్లమ్మ అమ్మవారి కల్యాణానికి జోనల్ కమిషనర్ రవికిరణ్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ, జిల్లా వైద్యాధికారి వెంకటి, వెస్ట్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్, జీఎం హరిశంకర్, ఐఅండ్‌పీఆర్ సీఐఈవో రాధాకృష్ణ, సీఐ సైదులు, ఈవో అన్నపూర్ణ, చైర్మన్ సాయిబాబాగౌడ్, ధర్మకర్తలు పాల్గొననున్నారని తెలిపారు.



ఎల్లమ్మ ఆలయాన్ని విద్యుత్తు కాంతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు క్యూలైన్ల కోసం బారికేడ్లను ఏర్పాటు చేశారు. బందోబస్తు నిమిత్తం 500 మంది సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. కాగా.. అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రూ.5 లక్షలు వెచ్చించి ప్రత్యేకంగా తయారు చేయించారు.

## స్టార్టప్‌లో టాప్ పెర్ఫార్మర్‌గా ఎంపికైన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి రిసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ హైదరాబాద్ (రిచ్) పేరుతో ఇంక్యుబేటర్‌ను ప్రారంభించడమే కాకుండా అనేక కార్యక్రమాలను చేపట్టిందని కొనియాడారు. సరికొత్త ఆవిష్కరణలకు ఇలాంటి అనుకూలమైన వ్యవస్థలు ఎంతో అవసరమని చెప్పారు. తెలంగాణ ఇన్నోవేషన్ ఫండ్ (టీ ఫండ్)ను ఏర్పాటుచేసి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పెట్టుబడిదారుల సహకారంతో స్టార్టప్‌ల్లో పెట్టుబడులు పెట్టేలా చర్యలు తీసుకొంటున్నదని మెచ్చుకొన్నారు. ఇలాంటి చర్యలు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో సమగ్ర, స్థిరమైన వృద్ధిని ప్రోత్సహించడానికి మూల కారకాలుగా పనిచేస్తున్నాయని పీయూష్ గోయల్ కీర్తించారు. అవార్డు అందుకొన్న సందర్భంగా శాంత తౌటం మాట్లాడుతూ.. తెలంగాణ ఇప్పటివరకు 3 వేల స్టార్టప్‌ల నెట్‌వర్క్‌తో ఒక తయారీ కేంద్రంగా మారిందని వివరించారు. నీతి ఆయోగ్ విడుదల చేసిన ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ నివేదికలో పనితీరు విభాగంలో 4వ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. తెలంగాణకు చెందిన మూడు స్టార్టప్‌లు నేషనల్ స్టార్టప్ అవార్డ్స్–2020ను గెలుచుకున్నాయని చెప్పారు. టాప్ పెర్ఫార్మర్ అవార్డుతో పాటు ఇన్‌స్టిట్యూషనల్ చాంపియన్, ఇన్నోవేటివ్ లీడర్, ఇంక్యుబేషన్ హబ్, కెపాసిటీ బిల్డింగ్ పయనీర్ అంశాల్లోనూ జాతీయ స్థాయిలో స్థానం దక్కిందని తెలిపారు. టాప్ పెర్ఫార్మర్ క్యాటగిరీలో తెలంగాణతో పాటు కేరళ, మహారాష్ట్ర, ఒడిశా, జమ్ము–కశ్మీర్ అత్యున్నత పనితీరును కనబరుస్తున్న రాష్ట్రాలుగా గుర్తింపుపొందాయి.

## అర్హులైన రైతులందరికి 'రైతుబంధు'

**ఐదు ఎకరాల పైబడి ఉన్న రైతులకు నేటి నుంచి నిధులు జమ**

**78 లక్షల 93 వేల 413 ఎకరాలకు నిధులు విడుదల**

**రైతుబంధు నిధుల విడుదలపై మంత్రి హరీశ్‌రావు సమీక్ష**



హైదరాబాద్,జూలై4: అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రైతుబంధు నిధులు అందేలా చూస్తామని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు.. వానాకాలం రైతు బంధు నిధుల విడుదలపై మంత్రి హైదరాబాద్‌లోని అరణ్య భవన్‌లో సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు 4 ఎకరాల వరకు ఉన్న 51.99 లక్షల మంది రైతులకు సంబంధించి 3,946 కోట్ల రూపాయలు విడుదల చేశామని మంత్రి తెలిపారు.

అలాగే 78 లక్షల 93 వేల 413 ఎకరాలకు సంబంధించిన నిధులు విడుదల చేసినట్లు మంత్రి వివరాలను వెల్లడించారు. ఐదు ఎకరాల పైబడి ఉన్న రైతులకు రేపటి నుంచి రైతుబంధు నిధులు వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ అయ్యేలా నిరంతరం పర్యవేక్షణ జరపాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. సమీక్షలో రైతు బంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్థిక శాఖ స్పెషల్ చీ ఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార వ్యవస్థలో రెండంచెల విధాన అంశం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తా

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

హైదరాబాద్ జులై 04(ప్రజామంటలు) : సహకార వ్యవస్థలో రెండంచెల విధానం అమలు అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్, సహకార బ్యాంక్ ఉద్యోగులకు హామీనిచ్చారు. సహకార బ్యాంకింగ్ రంగంలో రెండంచెల విధానంపై రిజర్వ్ బ్యాంక్ విడుదల చేసిన మార్గదర్శకాలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ సహకార వ్యవస్థలో రెండంచెల విధానం అమలు గురించి సంబంధిత మంత్రులతో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సానుకూల ఫలితం కోసం కృషి చేస్తానని, ఇప్పటికే ఈ వ్యవస్త గురించి అధ్యయనం చేయాలని సీఎం కెసిఆర్ ఆదేశించారని తెలిపారు. రాష్ట్ర




సహకార బ్యాంకుల, టిఎస్ జిల్లా సహకార బ్యాంకు ల విలీనమే పలు సమస్యలకు పరిష్కార మార్గమని, సహకార బ్యాంకులలో హెచ్ఆర్ పాలసీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు త్వరలో విడుదల అవుతాయని ఆయన వెల్లడించారు.

వాణిజ్య బ్యాంకులతో పోటీపడి సహకార బ్యాంకులు నిలదొక్కుకుంటున్నాయని అభినందించారు. రాష్ట్ర స్థాయిలో సహకార బ్యాంకింగ్ వ్యవస్త బలంగా ఉందని, అదే విధంగా జిల్లా సహకార బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంలో సహకార ఉద్యమం రావాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అనేక కారణాల వల్ల వ్యవసాయ భూమి ఛిన్నాభిన్నమైందని, 96 శాతం మందికి 5 ఎకరాల కంటే తక్కువగానే ఉందని, రైతులు, వ్యవసాయం, సహకార వ్యవస్థ మనుగడ, భవిష్యత్ కోసం రానున్న రోజుల్లో సహకార వ్యవసాయాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యవస్థను సఫలీకృతం చేయడంలో సహకార వ్యవస్థ, బ్యాంకుల పాత్ర కీలకమని అన్నారు.

సీపీఐ రాష్ట్ర ఇంచార్జీ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఆర్థిక పరిపుష్టికి సహకార బ్యాంకింగ్ వ్యవస్త దోహద పడుతుందన్నారు. ఈ వ్యవస్తలో రెండంచెల విధానాన్ని అమలు చేయడం వల్ల ప్రస్తుతం 9 శాతం వడ్డీకి రుణాలు పొందుతున్న రైతులకు చాలా తక్కువ శాతానికే రుణాలు పొందే వెసులుబాటు కలుగుతుందన్నారు. రాజ్యాంగ, చట్టబద్ధమైన సంస్థలు చేస్తున్న సిపార్సులను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఏ ఐ టీ యు సీ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.బోస్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు సహకార బ్యాంకుల ఉద్యోగులు రెండంచెల వ్యవస్త అమలు కోసం పోరాటం చేయడం అభినందనీయమన్నారు.

ఈ ధర్నాకు ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి, టిసిసిబిఏ అధ్యక్షులు బి.ఎస్.రాంబాబు అధ్యక్షత వహించగా టిసిసిబిఏ చైర్మన్ కె.జనార్ధన్ రావు, వైఎస్ చైర్మన్ మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేందర్, ప్రధాన కార్యదర్శి వి.సరేందర్ తదితరులు ప్రసంగించారు.

## మోడీ..! రాష్ట్రానికీ కొత్తగా ఏమిచ్చారు..?

మొదటిపేజీ తరువాయి..

విభజన రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలు కోసం తాము దశలవారీగా పోరాటాలు చేస్తూ, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వస్తూ, ఒక్కొక్కటిగా హామీలను అమలు చేసుకున్నామని, అంతేగాని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కొత్తగా ఒరగబెట్టింది ఏమీ లేదని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేకించి నిధుల ప్యాకేజీ గానీ, కొత్త పథకాలను గాని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదని, ప్రధానమంత్రిగా ఎవరు ఉన్నా రాష్ట్ర విభజన చట్టాన్ని అమలు చేయాల్సిందేనని, కానీ అదేదో తామే చేశామని ప్రధాని మోడీ చెప్పడం విచిత్రంగా ఉందని వినోద్ కుమార్ మండిపడ్డారు.

రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలు తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కు అని, బిజెపి పాలిత రాష్ట్రాలకు రాష్ట్రాల పర్యటనకు వెళ్లిన సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేలాది కోట్ల రూపాయల నిధుల వరద కురిపిస్తున్నారని, అదే నిన్న తెలంగాణ రాష్ట్రానికి బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రధాని మోడీ రాష్ట్రానికి నిధుల విడుదల అంశం ఏది ప్రస్తావించలేదని వినోద్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రధాని మోడీ ఇదేనా మీ కేంద్ర ప్రభుత్వ నీతి అని ఆయన ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, విపక్ష పార్టీల పాలిత రాష్ట్రాలకు మరో న్యాయం సమంజసమేనా అని వినోద్ కుమార్ ప్రధానమంత్రి మోడీని ప్రశ్నించారు. రాష్ట్రానికి మెగా టెక్స్టైల్ పార్క్ ను ఇవ్వనున్నట్లు ప్రధాని మోడీ నిన్న ప్రకటించారని, అయితే మెగా టెక్స్టైల్ పార్కు కోసం గత ఎనిమిదేళ్లుగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, తాను ప్రధాని మోడీని, కేంద్రమంత్రి స్మృతి ఇరానిని కలిసి అడుగుతూనే ఉన్నామని, లేఖలు రాస్తూనే ఉన్నామని వినోద్ కుమార్ వివరించారు. 8 ఏళ్ల తర్వాత నిన్న ప్రధాని మోడీ టెక్స్టైల్ పార్కు ప్రస్తావన తెచ్చారని ఆయన అన్నారు.

జాతీయ రహదారులు రైల్వే లైన్ల పనులు ఇరిగేషన్ పనుల విషయంలో తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సంధించిన అనేక ప్రశ్నలలో ఒక్కదానికి కూడా ప్రధాని నరేంద్ర మోడీ జవాబు ఇవ్వలేదని, రూపాయి విలువ ఎందుకు తగ్గిందో చెప్పాలని సీఎం కేసీఆర్ డిమాండ్ చేస్తే ప్రధాని మోడీ వద్ద జవాబు లేకుండా పోయిందని ఆయన విమర్శించారు.

**అప్పుడు సిఎం ను ఎందుకు రావద్దన్నారి చెప్పాలి ?**

2020 నవంబర్ 28న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ లోని భారత్ బయోటెక్ సంస్థ ను సందర్శించేందుకు వచ్చిన సందర్భంలో ప్రోటోకాల్ ప్రకారం మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికేందుకు సీఎం కేసీఆర్ సిద్ధంగా ఉండగా అందుకు ప్రధాన మంత్రి కార్యాలయం అడ్డుకుందని సీఎం కేసీఆర్ను కెసిఆర్ ను ఏర్పాటుకు రా వద్దని ప్రధాని మోడీని మీరు కాకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పంపాలని ప్రధానమంత్రి కార్యాలయం సూచించిందని ఇది వాస్తవం కాదా అని వినోద్ కుమార్ ప్రశ్నించారు.

సంస్కారం, సంస్కృతి రాజ్యాంగ పాలన గురించి సీఎం కేసీఆర్ కు బాగా తెలుసు అని, సంస్కారం గురించి సీఎం కేసీఆర్ కు చెప్పే అర్హత బిజెపి నాయకులకు లేదని ఆయన అన్నారు. అప్పులు తెచ్చి ఆస్తులను పెంచుతున్నామని, అప్పులు క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ కోసం వినియోగిస్తున్నామని, అంతే తప్ప జీతాలు, పెన్షన్ల కోసం వాడటం లేదని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

# దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవిందర్ పిలుపునిచ్చారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్తూపం వద్ద



సంఘం ఆధ్వర్యంలో 76వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవిందర్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య అమరత్వం 10 లక్షల ఎకరాల భూమి పంచడంతోపాటు తెలంగాణ ప్రజలను విముక్తులను చేసిందని, ప్రపంచ చరిత్రలో లిఖించబడిందని అన్నారు. ఆ మహనీయుని వర్ధంతిని ప్రతీ సంవత్సరం ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, ట్యాంక్ బ్యాండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. జి.ఎం.పి.ఎస్. ఆధ్వర్యంలో వారం రోజుల వారం రోజులపాటు ఆయన స్మృతి లో సేవా కార్యక్రమాలు జరపాలని సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్, జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్, జనగాం టౌన్ అధ్యక్షులు ఉలిగిల్ల చంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు, జిల్లా కమిటి సభ్యులు గాజుల నరేష్, మోటిక వెంకటేష్, పెటిక నరేందర్, కర్రే మధు పేర్ని రాజాలు, పేర్ని వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో డాక్టర్ సుగుణాకర్ రాజు పుట్టినరోజు

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ప్రముఖ డాక్టర్, ప్రపంచ రికార్డు గ్రహీత, దళిత రత్న డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు పుట్టినరోజు





సందర్భంగా జనగామ జిల్లాలోని పలు ప్రాంతాల్లో అన్నదానం, పుస్తకాల పంపిణీ, రక్తదానం, వస్త్రదానం లాంటి పలు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారికి ఉచిత మెటీరియల్ పంపిణీ అలాగే మహా అన్నదానం జనగామ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జడ్ పి చైర్మన్ పాగల సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోకల జమున లింగయ్య, పాల్గొని డాక్టర్ సుగుణాకర్ రాజుకు పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ సంధ్భంగా చైర్మన్ పాగల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.... డాక్టర్ సుగుణాకర్ రాజు ఎంతో మందికి ప్రాణదానం చేసిన గొప్ప వ్యక్తి, పుట్టినరోజు సంధ్భంగా విద్యాదానం, అన్న దానం చేయడం మంచి ఆలోచన అని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు, అబ్బాస్ తైక్వాండో అకాడమీ మాస్టర్ అబ్బాస్, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తిక్, మేముసైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్, వి.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ్ర ప్రవీణ్, టిజివిపి పట్టణ అధ్యక్షుడు వెంపటి అజయ్, వి.ఎస్.ఎఫ్. పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, రుద్ర, అనూష, ప్రవలిక, టి.ఆర్.ఎస్. నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుగుణాకర్ రాజు జన్మదినం, జనగామలో అన్నదానం

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు పుట్టినరోజు సందర్భంగా సోమవారం జనగామ పట్టణంలో జనగామ అమ్మ ఫౌండేషన్ కోవిడ్ 19 సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం ఏర్పాటు చేశారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, కోవిడ్ 19 సేవా సమితి అధ్యక్షుడు గండి నాగరాజు ఆధ్వర్యంలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు అభాగ్యులకు ఒక పూట ఆకలిని తెరిచి ఘనంగా డాక్టర్ సుగుణాకర్ రాజు జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్





ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా ప్రజలకు డాక్టర్ సుగుణాకర్ రాజు జనగామ పట్టణంలో అందుబాటులో ఉండి 24 గంటలు డాక్టర్లను సిస్టర్ లను ఫోను ద్వారా అందుబాటులో ఉండి కరోనా కష్టకాలంలో కూడా అత్యవసర సమయాల్లో ఎంతోమంది ప్రాణాలు రక్షించారని, నిరంతరం ప్రజలకు వైద్యం అందిస్తూ గొప్ప మానవత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మల్లిగారి రాజు, పానుగంటి ప్రవీణ్ కుమార్, జనగామ అమ్మ ఫౌండేషన్ టీం సభ్యులు కోవిడ్ 19 తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా నిరసన చేస్తే తలలు పగల కొడ్తరా...?

### మందకృష్ణ మాదిగ ఆగ్రహం

**సికింద్రాబాద్ జూలై 04 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ కై తాము శాంతియుతంగా ఉద్యమిస్తుంటే బీజేపీ, ఆర్ఎస్సెస్ నాయకులు తమ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై భౌతిక దాడులకు పాల్పడటం దారుణమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ అన్నారు. సోమవారం పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ..పరేడ్ గ్రౌండ్ లో ప్రధాని మోడీ ప్రసంగిస్తున్న సమయంలో తమ వాదన వినిపించేందుకు తమ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నినాదాలు చేస్తుంటే, అక్కడ ఉన్న బీజేపీ,ఆర్ఎస్సెస్ నాయకులు తమ వారిపై విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేసి కొట్టారని ఆయన పేర్కొన్నారు. వారి దాడిలో గుంటూరుకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు కిషోర్ తలపగిలిందని, ఇతనికి తలపై ఆరు కుట్లు పడ్డాయన్నారు. అలాగే ఈ దాడిలో ఆయా జిల్లాలకు చెందిన సుకుమార్, బెనర్జీ, సురేశ్ అనే కార్యకర్తలకు కూడ రక్తగాయాలయ్యాయని పేర్కొన్నారు. 28 ఏండ్లుగా తమను నమ్మిస్తూ వస్తున్న బీజేపీ నాయకుల నిజస్వరూపం ఈ దాడులతో బయటపడిందన్నారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా తమ వర్గీకరణ అంశంపై సానుకూల ప్రకటన చేయాలని గత 15 రోజులుగా చెబుతూనే ఉన్నా, తమ మాటలను కేంద్ర, రాష్ట్ర నాయకులు పెడచెవిన పెట్టారని, ఇక బీజేపీ నాయకులు మాదిగ పల్లెలకు ఎలా వస్తారో చూస్తామని, వారికి కూడ ఇదే రీతిన సమాదానం చెబుతామని హెచ్చరించారు. టీఆర్ఎస్ నేతలు గత నెలలో సడక్ బంద్ లు చేస్తే వారిపై ఎలాంటి కేసులు లేవని, కాని తాము శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు చేయడం చూస్తే, బీజేపీ, టీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ వ్యవహారంగా కనిపిస్తోందని మంద కృష్ణ మాదిగ అన్నారు. జనసంఘ్ కాలం నుంచి 50 ఏండ్లుగా బీజేపీ లో ఉంటున్న దళిత నేత చింత సాంబమూర్తి ని బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలకు, వేదికపైకి పిలవక పోవడం దళిత జాతిని అవమానపరచడమేనని అన్నారు. ప్రస్తుత రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ తో సమాకాలికుడైన సాంబమూర్తిని నిర్లక్ష్యం చేయడం చూస్తే, మాదిగలు ఎప్పటికీ మీ బానిసలుగా



ఉంచాలని భావిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు.

**ఎమ్మార్పీఎస్ 28 వ వార్షికోత్సవాలు:**

జులై 7 న ఎమ్మార్పీఎస్ 28 వ వార్షికోత్సవ వేడుకల సందర్బంగా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలుంటాయని మందకృష్ణమాదిగ అన్నారు. జులై8 నుంచి 15 వరకు అన్ని జిల్లా, మండల, గ్రామాల్లో బీజేపీ దాడులకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఆగస్ట్ 1న ఎస్సీ వర్గీకరణ బిల్లును డిమాండ్ చేస్తూ మహాజన సోషలిస్ట్ పార్టీ పక్షాన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. ఇక బీజేపీతో తమకు ప్రత్యక్ష పోరు ఉంటుందని, ఇప్పటికే గ్రామాల్లో పాదయాత్రలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇన్నోవేటర్

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇన్నోవేటర్ వంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటింటా ఇన్నోవేటర్ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సుకత ను కలిగించేందుకు గాను బాలల ఆలోచనలను మరింతగా పెంపొందించేందుకు ప్రదర్శించే విద్యార్థులను వారి యొక్క అంశాలతో సమావేశం మందిరంలోకి తెప్పించి ప్రదర్శింపజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రతి గ్రామంలో వారివారి వృత్తులు, వ్యక్తిగత జీవితం లో ఎదురయ్యే సమస్యలు పరిష్కరించుకుని పనిని సులభతరం చేసుకునేందుకు వారు చేసిన అతి చిన్న ఆలోచన, వస్తువు కూడా పోటీకి అర్హమే నని,జనగామ నుండి అత్యధిక సంఖ్యలో ఇన్నోవేటర్స్ పాల్గొనేలా విద్యా అధికారు లు కృషి చేయాలన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న స్టూడెంట్స్ జడ్పిఎస్-ఎస్ దర్మపురం, తాటికొండ, మల్కాపూర్, గర్ల్స్ జనగామ, పల్లగుట్ట, తరిగొప్పుల, శివునిపల్లి బాలబాలికల వారి సృజనాత్మక ఆలోచనలను కలెక్టర్ ప్రత్యక్షంగా తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు . ఒక్కో ఆలోచనను విని సానుకూలంగా స్పందించారు, ఈ చిన్నారుల మార్గంలోనే చిన్న, పెద్దా చదువు, డిగ్రీ లతో సంభంధం లేకుండా తమ ఆలోచనలకు పదును పెట్టి మెరుగైన గుర్తింపు పొందే



అరుదైన అవకాశం ఇన్నోవేటర్స్ అని అటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రాము స్టూడెంట్స్, సంబందిత గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కు సన్మానం

**జగిత్యాల జూలై 04 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ కాంగ్రెస్ బూత్ ఎన్రోలర్స్ మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో జరిగింది. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అనుసరించవలసిన వ్యూహాత్మక నిర్మాణం గురించి జగిత్యాల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమావేశం అనంతరం డిజిటల్ మెంబర్ షిప్ ఎన్రోలర్స్ లకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం జరిగింది. అలాగే నూతనంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా నియమింపబడ్డ మాజీ మున్సిపల్ చేర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... ఇటు రాష్ట్రంలో తెరాస అనుసరిస్తున్న విధానాలపై మండిపడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ లలో కమిషన్ల కక్కుర్తికి అవసరం లేని ప్రాజెక్టుల కోసం తెలంగాణ ప్రజలపై లక్షల కోట్ల రూపాయల భారం పడిందని, అక్కడ కేంద్ర ప్రభుత్వం కూడా తక్కువ తినలేదని, మత విద్వేషాలు రెచ్చగొట్టి యువతను నిర్వీర్యం చేసే దిశగా కుట్ర జరుగుతోందని విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పించక యువతకు మత విద్వేషాలను రెచ్చగొట్టి బిజెపి కి రాజ్యకాంక్ష తప్ప ఇంకేమి లేదని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చెర్మన్లు గిరి నాగభూషణం, తాటి పర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పార్లమెంటు మెంబర్ షిప్ కోఆర్డినేటర్ ఎండీ అవేజ్ మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా

# తగు జాగ్రత్తలు వహించాలి

### వైద్య సిబ్బంది, పంచాయితీ సిబ్బంది చర్యలు తీసుకోవాలి

చిగురుమామిడి జూలై 04 (ప్రజామంటలు): చిగురుమామిడి మండల కేంద్రములోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం సందర్శించి హాస్పిటల్ ఓపి రిజిస్టర్, వసతులను పరిశీకించి, సిబ్బంది పనితీరుపై వైద్యాధికారితో మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ%ొా%. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశ మున్నందున వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలు తీసుకోవాలని, సిబ్బంది తగు సూచనలివ్వాలని వైద్య అధికారికి, మండల అభివృద్ధి అధికారికి, ఎంపిఓకు సూచించారు. మండలంలోని ఏ.ఎన్.యం లు, ఆశా వర్కర్లు భాద్యతలు సక్రమంగా నిర్వహిస్తూ వాడవాడలా, ప్రతి ఇంటిని పరిశీలించాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫెవర్లు లాంటి జ్వరాలు, దగ్గు, జలుబు, డయేరియా లాంటివి సోకకుండా చూడాలి. మురికి నీరు, వర్షపు నీరు నిలువ ఉండకుండా ప్రతి మంగ´ళ, శు క్ర వారాల్లో డ్రై డె ను పాటించాలి. నీళ్ల ట్యాన్కుల్లో క్లోరినేషన్ చేయాలి, బ్లీచింగ్ పౌడర్ కలుపాలి. పంచాయితి సిబ్బంది దోమల నివారణకు ఫాగింగ్ చేయ్యాలని, చెత్త చెదారం తొలగించి పారిశుధ్య పనులను చేపట్టాలన్నారు. ప్రభుత్వం మండలంలో ప్రతి ఉపకేంద్రానికి పల్లె దవాఖాన డాక్టర్లు పూర్తి స్థాయిలో నియమించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త, మూత్ర నమునాల సేకరణతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియలాంటి అన్ని రకాల జ్వర పరీక్షలు, లిక్విడ్ ప్రొఫైల్, కిడ్నీ, లివర్ ఫంక్షనింగ్ టెస్టులు, థైరాయిడ్ పరీక్షలు, టిబి, బిపి, షుగర్ వ్యాధుల లాంటి పారమీటర్లు 56 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తుంది. ప్రజలు అన్ని విధాల వైద్య పరీక్షలు అందు బాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికె వెళ్ళాలి, ప్రయివేట్ కార్పొరేట్ ఆసుపత్రులని ఆశ్రయించి వేలాది రూపాయలు ఖర్చు చేసి అప్పుల పాలు కారాదన్నారు. త్వరలోనే హాస్పిటల్ డెవలప్మెంట్ కమీటీ సమావేశాన్ని కూడా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగశేకర్, గాగిరెడ్డి పల్లె సర్పంచ్ సన్నీళ్ల వెంకన్న, వార్డు సభ్యులు పెసరి శ్రీనివాస్, పోటు మల్లారెడ్డి, సర్వర్ పాషా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# మంత్రి దయాకర్ రావు జన్మదిన వేడుకలు





**తరిగొప్పుల జూలై 04 (ప్రజామంటలు):** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి జన్మదినం సందర్భంగా చిల్పుర్ మండలంలోని చిన్న పెండ్యాల గ్రామంలో మరియు దేశాయి తండా క్రాస్ రోడ్డు వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నీ కేక్ కట్ చేసిన జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ు% టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు లింగారెడ్డి, యంపిటిసి ఫోరం అధ్యక్షులు రవీందర్, మండల రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్, యంపిటిసి ఉమా సమ్మయ్య, యాదగిరి, మరియు గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**స్టేషన్ ఘనపూర్ యంపిడిఓ కార్యాలయంలో....**

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన సందర్బంగా స్టేషన్ ఘనపూర్ యంపిడిఓ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జేడ్పిటిసి, యంపిపి, యంపిటిసిలు, మాలోతు రమేష్ నాయక్ జనగామ జిల్లా దిశా కమిటీ మెంబరు, మండల అధ్యక్షులు సోషల్ మీడియా ఇంచార్జి లు, మహిళలు, యూత్ నాయకులు యంపిడిఓ, మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు నవీన బాలానంద సంఘం పోటీలు

### ఎంట్రీలకు చివరి తేది: జులై 10

**సికింద్రాబాద్ జులై 04 (ప్రజామంటలు):** నవీన బాలానంద సంఘం ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న శుభ సందర్బంగా చిన్నారులకు పలు అంశాలపై పోటీలను




నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. క్విజ్, పాటలు, సంగీతం, నృత్యం, వక్తృత్వం, చిత్రలేఖనం, విషయపరిజ్ఞానం, ఫ్యాన్సీడ్రెస్, పెయింటింగ్ తదితర విభాగాల్లో చిన్నారులకు పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదివే పిల్లలు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని నిర్వహకులు రమేశ్ శిష్ట్లా లలిత, శివరామకృష్ణ, రవిమన్యు లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల సిటీలోని చిన్నారులు ఈనెల 10 లోగా దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. పూర్తి వివరాలకు 8978233884, 9849032832 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, ఉచితంగా పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఈనెల 23, 24, 30, 31 తేదీల్లో పోటీలు ఆంధ్ర మహిళా సభ ప్రాంగణంలో జరుగుతాయని, ఆగస్ట్ 28 న సాయంత్రం 6:00 గంటలకు తెలుగు యూనివర్శిటీ ప్రాంగణంలో జరిగే సంస్థ స్వర్ణోత్సవ వేడుకల్లో ప్రముఖులతో విజేతలకు బహుమతులను అందచేస్తామని వివరించారు.



కరీంనగర్ టవర్ సర్కిల్లో జరుగుతున్న స్మార్ట్ సిటీ పనులను పర్యవేక్షించి అధికారులకు సూచనలు చేసిన మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్. పాల్గొన్న మున్సిపల్ అధికారులు కార్పొరేటర్లు ఆర్వి కన్సల్టెన్సీ అధికారులు కాలనీవాసులు



కరీంనగర్ పట్టణంలో పెద్దమ్మ బోనాల జాతరలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ, పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, ముదిరాజు సంఘం నాయకులు

# డా. సుగుణాకర్ రాజు జన్మదినం సందర్భంగా రక్తదానం

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు పుట్టినరోజు సందర్భంగా 60




మంది రక్తదానం చేశారు. జనగామ పట్టణంలో జనగామ అమ్మ ఫౌండేషన్ కోవిడ్ 19 సేవా సమితి ఆధ్వర్యంలో యువకులు ఈ రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, కోవిడ్ 19 సేవా సమితి అధ్యక్షుడు గండి నాగరాజు ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఆస్పత్రిలో రక్తనిధి ఏర్పాటె లక్ష్యంగా రక్తదానం చేసి ఘనంగా డాక్టర్ సుగుణాకర్ రాజు జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ సందర్భంగా మల్లిగారి రాజు, జనగామ అమ్మ ఫౌండేషన్ ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ.... డాక్టర్ సుగుణాకర్ రాజు మాతా శిశు హాస్పిటల్ జిల్లా ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్నంతసేపు సేవలు అందించి 24 గంటలు డాక్టర్లను సిస్టర్ లను ఫోను ద్వారా అందుబాటులో ఉండి కరోనా కష్టకాలంలో కూడా అత్యవసర సమయాల్లో ఎంతో మంది ప్రాణాలు రక్షించారని అన్నారు.

## నేడు సర్కార్ బడిలో విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలు

**సికింద్రాబాద్ జులై 04 (ప్రజామంటలు):** పద్మారావునగర్ కు చెందిన స్కై ఫౌండేషన్ నిర్వాహకులు ఈరోజు మంగళవారం స్థానిక మైలార్ గూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలను నిర్వహించనున్నారు. ప్రతి సంవత్సరం లాగే జులై 5 వ తేదీన ఈ సారి కూడ పాఠశాల విద్యార్థులకు సామూహిక జన్మదిన వేడుకలను నిర్వహించి, వారితో కేకు కట్ చేయిస్తామని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డా. వై. సంజీవ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని లు తెలిపారు. అలాగే వారికి చిన్న కానుకలను కూడ అందచేస్తామని వారు పేర్కొన్నారు.






అమరవీరుడు దొడ్డి కొమురయ్య కురుమ నాయకుడు 76 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎల్కతుర్తి సర్పంచ్ ఉమ్మడి నిరంజన్ రెడ్డి, ఎల్కతుర్తి ఎంపిటిసి పురం అధ్యక్షుడు కడలి రాజు, ఆటో యూనియన్ సభ్యులు కోరి రాజు, కోరే బిక్షపతి, కోడి అర్జున్, కురుమ సంఘం మండల నాయకులు



హైదరాబాదులో జరిగిన బిజెపి బహిరంగ సభ అనంతరం ప్రధాని మోడీని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు, జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి.



డాక్టర్ పి. సుగుణాకర్ రాజు జన్మదినం రోజున సన్మానం చేసిన జనగామ రచయితల సంఘం అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం, సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరాచారి, జి. వై. గిరి పౌండేషన్ చైర్మన్ జి. కృష్ణ.

## శిథిలావస్థలో శాఖా గ్రంథాలయం

**తరిగొప్పుల జూలై 04 (ప్రజామంటలు):** గ్రంథాలయం జీవితంలోని ప్రతి నడకలో వ్యక్తుల పురోగతికి అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది.



గ్రంథాలయం కమ్యూనిటీ సర్వీస్, సమాచారము, పాఠశాలలు, ప్రజాస్వామ్యం కోసం ఒక శిక్షణా పాఠశాలగా పరిగణిస్తారు. జీవితంలో సమాజం ఆదర్శవంతమైన జీవితాన్ని, ఆదర్శాలను రూపొందించడంలో అమూల్యమైన సేవలను గ్రంథాలయం అందిస్తుంది. వయస్సు, వృత్తి, జాతి, లింగం, రంగు, మతంతో సంబంధం లేకుండా అందరికీ ఉచితంగా నేర్పుతుంది. అవసరమైన ఏ సాహిత్యానికైనా ఉచిత ప్రాప్తిని జ్ఞాన సంపదను పెంపొందిస్తుంది. కాని మండల కేంద్రము లోని శాఖా గ్రంథాలయం దీన వ్యవస్థలో వుంది. గత ముప్పై సంవత్సరాలుగా ఉన్నశాఖా గ్రంథాలయం నాలుగు సంవత్సరములుగా శిథిలావస్థకు చేరుకుంది. గ్రామస్థులు సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చినా ఎలాంటి చొరవ తీసుకోక పోవడంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గ్రంథాలయం కు నూతన వైభవం తీసుకురావాలని జంగా పరమేశ్వరయ్య మరియు ప్రజలు, తదితరులు కోరుకుంటున్నారు.

# దేశ బాలలు ఇలా పనిలో మగ్గాల్సిందేనా...?!

**హుస్నాబాద్ పట్టణంలో కానరాని బాల కార్మికుల నిర్మూలన వ్యవస్థ**

**సిసి రోడ్డు ప్యాచ్ వర్క్ పనుల్లో బాల కార్మికులు**

**సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్**

**హుస్నాబాద్ జూలై 04 (ప్రజామంటలు):** ప్రపంచవ్యాప్తంగా పేదరికము కుటుంబ పెద్దలకే కాకుండా ఆయా కుటుంబాలలోని పిల్లలకు కూడా తలవంపులు తెచ్చిపెడుతుంది. అసమాన సమాజంలో అవకాశాలు అందరికీ సమానంగా లేని కారణంగా అవసరాల కోసం, కుటుంబ మనుగడ కోసం, పోషణ కోసం, బ్రతుకుతెరువు కోసం, భవిష్యత్తు కోసం పేదవాళ్లు పని కోసం ఆరాటపడుతూ వలస కూలీలుగా, వెట్టిచాకిరీ కార్మికులుగా, నిర్బంధ ఉద్యోగులుగా పని చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నారు. ఇటీవల కరోనా సమయంలో వలస కార్మికుల యొక్క స్థితిగతులు మనందరం కళ్లారా చూసినదే. రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబాలలో భార్యాభర్తలు ఇద్దరూ చేసినా పూటగడవని దుస్థితిలో ఎదిగిన పిల్లలు కూడా పనులకు నిర్బంధంగా పంపబడుతున్నారు. ఆ రకంగా బాల కార్మికులుగా పనిలో చేరి ప్రమాదకరమైన పని పరిస్థితుల్లో, గనులలో, కర్మాగారాల్లో, కారా?నాలో ఎంతోమంది ప్రమాదాలకు గురై మరణించిన వాళ్లు కూడా ఉన్నారు. బాల కార్మికుల వ్యవస్థ గూర్చి ప్రపంచం మొత్తం నొక్కి వక్కానించి చెబుతున్నా కానీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్థానిక మల్లె చెట్టు చౌరస్తాలో మిషన్ భగీరథ పనుల వల్ల మూడవ వార్డులో ప్యాచ్ వర్క్ నిమిత్తం జరుగు సీసీ రోడ్డు పనులలో బాల కార్మికులు పనిచేయడం అందరిని కలచివేసింది. సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

**రోడ్డు నిర్మాణం పనుల్లో బాల కార్మికులు....**

హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక నెహ్రూ చౌరస్తాలో 3 వ వార్డ్ రోడ్డు నిర్మాణం పనుల్లో భాగంగా బలపాలు పట్టవలసిన చేతులు బడికి వెళ్లవలసిన పిల్లలు రోడ్డు నిర్మాణం పనుల్లో పనులు చేస్తూ కనబడ్డారు. బాల కార్మిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు ప్రకటనలు, ప్రచారలు చేసినా, బాల కార్మిక నిర్మూలన కోసం చట్టాలు రూపొందించినా కార్మిక శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కడుపునిండా తిండిలేక చిరిగిన బట్టలతో చదువులేక బాల కార్మిక దశలో మగ్గుతున్న కుటుంబాలు ఎన్నో, కార్మిక చట్టాలు అమల్లో ఉన్న ఆచరణలో మాత్రం శూన్యంగానే మిగిలిందన్న ఆరోపణలు కార్మిక సంఘాల నేతలు గుప్పిస్తున్నారు. ప్రపంచ బాల కార్మిక దినోత్సవం సందర్భంగా ప్లెక్సీలు వేసుకోవడం, వాట్సాప్ గ్రూపులో పెట్టడం కొంతమంది ప్రజాప్రతినిధులకు షరా మాములైపోయింది. బాల కార్మికుల పట్ల నాయకులు ఉపన్యాసాలు ఇవ్వడం చిత్తశుద్ధి లేని కొంత మంది ప్రజాప్రతినిధులు ఓరెత్తినట్లు వ్యవహరించడంలో అంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలాల వారీగా పనిచేసే లేబర్



అధికారులు బాల కార్మికుల పట్ల బాధ్యతారహితంగానే పనిచేస్తేనే బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**1986 బాల కార్మిక నిషేధ చట్టం:**

14 ఏళ్ల లోపు పిల్లలతో గనులు కర్మాగారాలు కారా?నాలలో ప్రమాదకరమైన పని పరిస్థితులలో చేయించడం నిషేధించింది .కుటుంబ పరిస్థితుల వల్లనే విధి లేకనే తల్లిదండ్రులు పిల్లలను పనికి పంపుతున్నారని అవగాహన చేసుకున్న ఈ చట్టంలో నిర్బంధంగా పనికి పంపిస్తే మూడు సంవత్సరాల జైలు శిక్ష 30,000-50,000 వరకు జరిమానా లేదా రెండింటిని కూడా



విధించవచ్చు. చట్టం ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బాలకార్మిక సాంకేతిక సలహా సమితిని ఏర్పాటు చేసింది. ఈ సాంకేతిక సలహా సమితి విస్తృతంగా పర్యటించి చట్టాలు అమలు అవుతున్న తీరును, తీసుకోవాల్సిన మరిన్ని చర్యలను సిఫారసు చేస్తూ ఉంటుంది.


**లక్ష్యాలు:**

బాలకార్మిక వ్యవస్థ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి కుటుంబ సభ్యులలో కూడా అవగాహన కల్పించి చదువుకునే వయసులో పనికి పంపకుండా నివారించి వారికి అందాల్సిన విద్యను అందించడానికి సమాజం దృష్టికి తీసుకువెళ్లడం, ఈ వ్యవస్థ నిర్మూలనకు చట్టాలను వినియోగించుకుని శిక్షణ పొందేలా చైతన్యం చేయుట, కార్మికుల యొక్క స్థితిగతులను సామాజిక ఆర్థిక పరిస్థితులను మార్చడానికి తగు చర్యల తీసుకునే విధంగా ప్రభుత్వాలను ప్రోత్సహించడం అంతిమంగా ప్రమాదకరమైన బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం.

# మారనున్న ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు

**కార్పోరేటుకు దీటుగా తీర్చిదిద్దేందుకే మన ఊరు-మన బడి కార్యక్రమం**

**ధర్మపురి జూలై 04 (ప్రజామంటలు):** ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చి కార్పోరేటుకు దీటుగా తీర్చిదిద్దేందుకే మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ధర్మపురి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎడ్ల చిట్టిబాబు తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మండల పరిధి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దొంతపూర్ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశా, అభివృద్ధి కోసం తీసుకొచ్చిన పథకం మన ఊరు-మన బడి కార్యక్రమం అని రాష్ట్రంలోని 26,065 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలో చదువుతోన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, నమోదు, హాజరుతో పాటు వారు తమ పాఠశాల విద్యను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించేందుకు వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దశల వారీగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.



ధర్మపురి ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు మాట్లాడుతూ.... మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వం తాజా బడ్జెట్లో రూ.7,289 కోట్లను కేటాయించింది. ఈ బడ్జెట్ కేటాయింపులతో స్కూళ్ల ఆధునీకరణ, మౌలిక సదుపాయల కల్పన చేపట్టనుంది. తొలి దశలో భాగంగా 9 వేలకు పైగా స్కూళ్లలో 12 రకాల మౌలిక సదుపాయల కల్పనకు రూ. 3,497 కోట్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని గ్రామీణ ప్రాంతాలలో ఈ స్కీమ్‌ను మన ఊరు-మన బడి పేరుతో అమలు చేస్తుండగా అందులో మన దొంతపూర్ పాఠశాల మొదటి విడత లో ఎంపిక అవ్వడం సంతోషకరం అని, పాఠశాలల ఆధునీకరణకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ధర్మపురి జెడ్పిటిసి బత్తిని అరుణ అన్నారు. ధర్మపురి జెడ్పిటిసి బత్తిని అరుణ ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పాఠశాలలో నీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లు, విద్యుద్దీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నీచర్ అందించడం, పాఠశాలలు మొత్తం నవీకరించడం, మరమ్మత్తులు చేయడం, కిచెన్ల ఏర్పాటు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస రూలు ఏర్పాటు చేయడం, డిజిటల్ విద్య వంటి వాటిని అమలు చేసి ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిలుపుటయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ధర్మపురి మార్కెట్, కమిటీ అధ్యక్షుడు అయ్యోరి రాజేష్ మాట్లాడుతూ.... ధర్మపుర్ మండలంలో ప్రభుత్వ పాఠశాల లను కార్పొరేట్ స్కూల్స్ రేంజ్‌లో ఆధునీకరించనున్నామని దేశ నిర్మాణమంతా క్లాస్ రూమ్‌లోనే పురుడు పోసుకుంటుందని అందుకోసమే ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతీకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. దొంతాపూర్ సర్పంచ్ కొండపల్లి రామచందర్, ఎంపిటిసి రామటెంకి చందన మాట్లాడుతూ.... మా దొంతపూర్ ప్రాథమిక పాఠశాల ధర్మపురి మండలం లోని అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాలగా మండలంలో ప్రథమ స్థానంలో వున్నదని మన ఊరు మన బడి పథకం అమలులో కూడా మా పాఠశాల ను ప్రథమ స్థానంలో వుండేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్. చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఎడ్ల చిట్టిబాబు, జడ్పిటిసి బత్తిని అరుణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, సర్పంచ్ కొండపల్లి రాంచందర్ రావ్, ఎంపీటీసీ రామటెంకి చందన, ఉప సర్పంచ్ చిగిరి మల్లయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మారాజు భవాని, ప్రధానోపాధ్యాయులు భట్టూరి రాజేశం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బైరి మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ నిర్వాహకుడి దారుణ హత్య

**గొంతుకు తాడు బిగించి చంపేసినట్టు ఫిర్యాదు**

**తిమ్మాపూర్ జూలై 04 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జోగయ్యపల్లె హనుమాన్ ఆలయం ఆశ్రమ నిర్వాహకుడు చిలుపూరి పెద్దన్న స్వామి (60) హత్యకు గురయ్యాడు. ఎస్సై ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపిన ప్రకారం.. స్వామి ఎన్నో సంవత్సరాల క్రితం హనుమాన్ దేవాలయాన్ని నిర్మించి అందులోనే ఆశ్రమం ఏర్పాటు చేశాడు. అప్పటి నుంచి నిత్యం భక్తులు స్వామిని కలిసి సమస్యలు చెప్పి పరిష్కరించుకుంటారు. వరంగల్ జిల్లాకు చెందిన శివ పది రోజుల క్రితం తమ ఇంటి సమస్య ఉందని, స్వామి వచ్చి పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ఈ క్రమంలో 10 రోజుల క్రితం వరంగల్ జిల్లాకు పెద్దన్న స్వామి వెళ్లి వచ్చాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం శివ తన స్నేహితుడు నీలం శ్రీనివాసు ఆశ్రమానికి వచ్చి కరీంనగర్‌లో పని ఉందని ఆశ్రమంలో తలదాచుకుంటామని చెప్పగా స్వామి ఒప్పుకున్నాడు. స్వామి అతని డ్రైవర్ సతీష్ తో కలిసి ఆదివారం ఉదయం బయటికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చారు. స్వామి ఆ ఇద్దరిని ఇంకా వెళ్లలేదని అడుగగా ఉదయం వెళ్తామని సమాధానం ఇచ్చారు. ఇందుకు స్వామి ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో ఉదయం స్వామి అల్లుడు సతీష్ ఆలయం శుభ్రం చేయడానికి వెళ్లాడు. అతని గదిలోకి వెళ్లి పిలువగా లేవకపోవడంతో భయంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూడగా స్వామి చనిపోయి ఉన్నాడు. రాత్రి స్వామి ఆశ్రమంలో పడుకున్న గదిలోకి ఆ ఇద్దరు వ్యక్తులు వెళ్లి గొంతుపై తాడు తో బలంగా లాగి చంపినట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సంఘటనా స్థలాన్ని కరీంనగర్ ఏసీపీ కర్ణాకర్ రావు, సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ ప్రమోద్



రెడ్డి సందర్శించారు. నిందితుల కోసం వరంగల్ కు ఒక ప్రత్యేక టీమును పంపినట్లు ఏసీపీ, సీఐ తెలిపారు. మృతుడి కుమారుడు చిలుపూరి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కాకతీయ సప్తాహం ఉత్సవాలను నిర్వహించాలి

**జనగామ జూలై 04 (ప్రజామంటలు):** కాకతీయ సప్తాహం ఉత్సవాలను నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్ లో కాకతీయ సప్తాహం ఉత్సవాల ఏర్పాట్లను ఈనెల 7వ తేదీన చేపట్టేందుకు సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సాంప్రదాయ సిద్ధంగా బోనాలు బతుకమ్మలు కోలాటం ల తో ర్యాలీలు ఏర్పాటు చేయాలన్నారు. స్టేజి ఏర్పాట్లు అలంకరణ అధికారులు పర్యవేక్షించాలని విద్యుత్ దీపాలతో కార్యాలయాన్ని అలంకరించాలన్నారు. కాకతీయుల కాలం నాటి వైభవాన్ని ప్రస్ఫుటించే విధంగా రుద్రమదేవి ఏకపాత్రాభినయం వంటి కార్యక్రమాలతో పాటు పేరిణి నృత్యం వంటివి ఏర్పాటు చేయాలన్నారు. అలాగే తెలంగాణ ప్రాంత వంటకాలను పలువురికి పరిచయం చేసేందుకు స్టాల్ ను ఏర్పాటు చేసి ప్రదర్శింప చేయాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో వ్యాసరచన వక్తృత్వం పెయింటింగ్ వంటి పోటీలను పాఠశాలలో నిర్వహించి మండల స్థాయిలో గెలుపొందిన వారిని జాతీయస్థాయిలో జాతి స్థాయిలో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయబడుతుందని తెలియజేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలతో కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని డిపిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్లు భాస్కరరావు, అబ్దుల్ హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రంగాచారి, విద్యాశాఖ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులకు నివాళులు

**చొప్పదండి జూలై 04 (ప్రజామంటలు):** అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, కుర్మా యువచైతన్య సమితి అధ్యక్షులు బైరి



కనకయ్య, చొప్పదండి ఆధ్వర్యంలో స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద దొడ్డి కొమురయ్య, స్వామి వివేకానంద ల వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి చిలుక రవీందర్ పాల్గొని వారి చిత్ర పటాలకు పులామాలలు వేసి నివాళులర్పించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, కూర్మ యువచైతన్య అధ్యక్షులు కనకయ్య, కుర్మ సంఘ అద్యక్షులు రవి, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు సదానందం, మాల మహానాడు ఉపాధ్యక్షుడు సునీల్, రాజన్నల శంకర్, టిఆర్ఎస్‌వి నరేష్ రావణ్, టిఆర్ఎస్ బిసి సెల్ అధ్యక్షులు మహేష్, కొత్తూరి మహేష్, అనిల్, హరీష్, కళ్యాణ్, శ్రీనివాస్, టిల్లు, కుమార్, రమేష్, సంపత్, నాగార్జున, శ్యామ్, మునేశ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసమే “షీటీంల” ఏర్పాటు

**గొల్లపల్లి జులై 04 (ప్రజామంటలు):** మహిళల భద్రత కోసమే ప్రభుత్వం ప్రత్యేకంగా షీటీంలను ఏర్పాటు చేసిందని షీటీం ఇంచార్జ్ ఏఎస్సై భేగ్




అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు షీటీంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ విద్యార్థినులు పాఠశాలకు వెళ్లె సమయంలో వచ్చే సమయంలో ఆకతాయిలు వేదిస్తే ఆవిషయంను వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీపేరు బయటకు రాకుండా వేదించేవాళ్లపై నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. షీటీం పోలీసులు మఫ్టీలో సామాన్య మనుషుల్లో మనలోనే అనుక్షణం తిరుగుతు ఉంటారని వాళ్ళను ఎవరూ గుర్తు కూడా పట్టడం వీలుకాదన్నారు. అకతాయిల ఆట కట్టించి మహిళలక బద్రత కల్పించేందుకే సింగపూర్ లాంటి విదేశాల్లో ఉన్న పోలీసింగ్ ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 100 కు ఫోన్ చేసినా సరిపోతుందని అన్నారు. ఒక వేళ పోలీసులకు చేయకున్న విషయం మీ ఉపాద్యాయులకు గానీ, తల్లితండ్రులకు కానీ చెప్పినా మాకు చెబితే వెంటనే మేము అక్కడికి చేరుకుని ఆకతాయిల ఆట కట్టించడం జరుగుతుందన్నారు. బస్టాండ్లో, సినిమాహాల్లో, ఇతర రద్దీ ప్రదేశాలు, మహిలలు తిరిగే ప్రదేశాల్లో మాషీటీం పోలీసులు ఎప్పుడు నిఘా పెడుతూ ఉంటారని ఆకతాయిల ఆటకట్టించి మహిళలకు రక్షన కల్పించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో షీటీం మహిళా పోలీసులు పూజిత, సౌజన్యతో పాటు పాఠశాల ఉపాద్యాయులు తదితరులు ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**ఇబ్రహీంపట్నం జూలై 04 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చే యొక్క కళ్యాణలక్ష్మీ 21 చెక్కులు రూ. 21,02,436 విలువ గలవి పంపిణీ



చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్వో మహేశ్వర్, ఎంపీడీవో ప్రభు, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, ఎల్లాల దశరథ్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రం సీడర్ తో వరి విత్తే పద్ధతి పై అవగాహన



**ధర్మపురి జూలై 04 (ప్రజామంటలు):** ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో క్షేత్రంలో వరిలో వెదజల్లే పద్ధతిలో భాగంగా డ్రం సీడర్ తో వరి విత్తే పద్ధతి పై అవగాహన కార్యక్రమం మరియు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. వరిలో డ్రం సీడర్ తో విత్తడం వల్ల నాటు వేసే ఖర్చులు ఆదా అగును. విత్తన మోతాదు తక్కువ. నారు మడి పెంచవలసిన అవసరం లేదు. పంట సరైన సమయంలో కోతకు వచ్చును అని ధర్మపురి వ్యవసాయ సహాయ సంచాలకులు చిలుముల రామచందర్ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపట్నం గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పాయల శ్రీనివాస్, నాయకులు ఈర్ల మొండయ్య మరియు రైతులు ఏఈఓ లు మౌనిక, సమత, ఏటీఎం స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

### మూడు ఎకరాల భూమి ఇవ్వాలని


## గల్ఫ్ మృతుడి కుటుంబం విజ్ఞప్తి



ధర్మపురి జూలై 04 (ప్రజామంటలు): గత ఐదేళ్లుగా ఇంటికి రాకుండా షార్జా లోనే ఉంటున్న బచ్చల రాజనర్సయ్య అనే వలస కార్మికుడు అప్పుల బాధ భరించలేక అక్కడే ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇతని స్వస్థలం జగిత్యాల జిల్లా వెలగటూరు మండలం కొండాపూర్.
తమను ప్రభుత్వం ఆదుకోవాలని... గల్ఫ్ మృతుడు రాజనర్సయ్య భార్య బచ్చల జమున జగిత్యాల జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రజావాణిల విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట గల్ఫ్ కాంగ్రెస్ రాష్ట్ర కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఉన్నారు. తాము నిరుపేద దళితులమని తమ కుటుంబానికి రూ. 10 లక్షల విలువైన దళిత బంధు పథకం మంజూరు చేయాలని ఆమె కోరారు. లేదా ప్రభుత్వం మూడు ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించాలని కోరారు. లేదంటే కనీసం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అయినా ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన పెద్ద కూతురు సౌందర్యకు పెళ్లి అయిందని, చిన్న కూతురు సంధ్య డిగ్రీ, కుమారుడు వినయ్ ఇంటర్ చదువుతున్నారని జమున తెలిపారు. తాను దినసరి కూలీ చేస్తున్నాని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ప్రవాస భారతీయులు విభాగం (ఎన్నారై సెల్) గల్ఫ్ డివిజన్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ... గత ఎనిమిది ఏళ్ళలో గల్ఫ్ దేశాలలో 1,600 మంది తెలంగాణ కార్మికులు చనిపోయారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## భౌగోళిక పరిస్థితులపై విద్యార్థుల అవగాహన

**కథలాపూర్ జూలై 04 (ప్రజామంటలు):** మండలంలోని మోడల్ స్కూల్



10వ తరగతి విద్యార్థులు భారత దేశం భౌగోళిక పరిస్థితులు అనే అంశంపై ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ లో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు దేశ భౌగోళిక పరిస్థితులపై అవగాహన పెంపొందే విధంగా ప్రత్యేక ప్రాజెక్టు తయారు చేశారు. ఇందుకోసం విద్యార్థులు సహజమైన బంక మట్టిని సేకరించి భారత దేశ పటాన్ని తయారు చేశారు. ఈ చిత్ర పటంలో హిమాలయాలు, పర్వతాలు, నదులు, గంగ సింధూ మైదానాలు, పీఠభూములు దేశ ఎల్లలు సహజంగా కనబడేలా రూపొందించారు. ఇలా ప్రాజెక్ట్ పనులు వల్ల మరింత అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉందని ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గంగ నర్సయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ నరేష్, 10వ తరగతి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంకుషాపూర్ లో ప్రభుత్వ పథకాలపై కళాబృందం ప్రదర్శన



**తరిగొప్పుల జూలై 04 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై తెలంగాణ సాంస్కృతిక సారధి కార్యక్రమంలో బాగంగా అంకుశాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యములో తెలంగాణ సాంస్కృతిక సారథి బానోతు గణేష్ కళాబృందంచే ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ఆట పాటలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న తీరును, ప్రజలకు అర్థమయ్యే విధంగా కళా ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంకుశాపూర్ కారోబార్, గ్రామ సర్పంచ్, కళాకారులు బానోతు గణేష్ (టీం లీడర్), కళా బృందం సభ్యులు గట్టగల్ల సంజీవ, జనగామ శంకర్ తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# మహా ధర్నా

## సహకార బ్యాంకుల్లో రెండంచెల విధానం అమలుపై ధర్నా

**కరీంనగర్ జూలై 04 (ప్రజామంటలు):** భారత దేశంలో 1904 సం. లో ప్రవేశపెట్టబడిన సహకార బ్యాంకింగ్ వ్యవస్థ అనేకమైన మార్పులు చెంది ఇటీవలనే శత వసంతాలను పూర్తి చేసుకున్నది. సహకార బ్యాంకింగ్ వ్యవస్థ భారత దేశంలో రైతాంగం యొక్క అనేకమైన ఆర్థిక సమస్యలను పరిష్కరించి పరపతిని అందించే సహకార ఉద్యమాన్ని ప్రవేశపెట్టింది. గ్రామీణ ప్రజల యొక్క ఆర్థిక అవసరాలను తీర్చడానికి సహకార వ్యవస్థ పటిష్ఠతే మూలమని బావించి, గత ప్రభుత్వాలు అనేకములైన అనగా కుస్రో, వైద్యనాథన్, కపూర్, హజారే మరియు ఇతర కమిటీలను వేసి అట్టి కమిటీల రిపోర్టులను అనుసరించి అనేకములైన సంస్థాగత మార్పులు చేసి వున్నవి. తెలంగాణ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు మొట్టమొదటిగా రాష్ట్రములో సహకార రంగంలో ఏక గవాక్ష విధానాన్ని ప్రవేశపెట్టి రైతులు తమకు కావలిసిన పంట ఋణాలు మరియు దీర్ఘకాలిక ఋణాలు ఒకే సంస్థ ద్వారా పొందు సౌకర్యము కల్పించి సహకార బ్యాంకులను సామాన్య రైతులకు అందుబాటులోకి తెచ్చి ఒక విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టియున్నారు. 2004 సంవత్సర తదుపరి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రైతు భాంధవుడు స్వర్గీయ వై.యస్. రాజశేఖర రెడ్డి సహకార బ్యాంకులను రైతు బ్యాంకులుగా రూపొందించటులో బాగంగా ఆర్థికంగా చతికిలబడిన జిల్లా సహకార బ్యాంకులను కోట్లాది రూపాయలు షేర్ క్యాపిటల్ మరియు సకాలంలో ఋణాలు చెల్లించిన రైతులకు ప్రోత్సాహకాలను ప్రకటించి సహకార బ్యాంకులకు పునః ర్జీవాన్ని ప్రసాదించినారు. సహకార బ్యాంకింగ్ రంగంలో నాబార్డు వారు సుమారు 3శాతము వడ్డీ పై నిధులు విడుదల చేస్తే రాష్ట్ర సహకార బ్యాంకులు తమ వడ్డీ మార్జిన్, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు (డి.సి.సి.బి) అదనపు వడ్డీ మార్జిన్ మరియు సహకార సంఘాలు (పి.ఎ.సి.యస్) మరికొంత వడ్డీ మార్జిన్ ను కలుపుకొని రైతులకు 9 శాతము మరియు అంత కన్నా ఎక్కువ శాతము వడ్డీ కి పెట్టుబడులు మరియు దీర్ఘకాలిక ఋణాలు అందిస్తున్నాయి. ఇట్టి విషయమై 1972 ప్రాంతంలో ఆల్ ఇండియా బ్యాంక్ ఉద్యోగుల అసోసియేషన్ రైతులపై వడ్డీ భారాన్ని తగ్గించు ఉద్దేశ్యంతో రాష్ట్ర సహకార బ్యాంకు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ప్రాథమిక వ్యవసాయ సంఘములనే మూడంచెలలో ఒక అంచెను అనగా జిల్లా సహకార బ్యాంకులను ఆయా రాష్ట్ర సహకార బ్యాంకులలో విలీన పరిచి జిల్లా సహకార బ్యాంకు విధించే అదనపు వడ్డీ భారం మేరకు రైతాంగానికి వెసులుబాటు కల్పించవలసినదిగా ఉద్యమాలను కొనసాగించుచున్నది. ఇటీవల కేంద్ర ప్రభుత్వము బ్యాంకింగ్ చట్టమును సవరణలు చేసిన సందర్భములో సహకార బ్యాంకింగ్ రంగంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధానము కాకుండా ప్రభుత్వ రంగ బ్యాంకుల మాదిరిగా దేశవ్యాప్తంగా సహకార బ్యాంకుల్లో ఒకే విధానాన్ని అవలంబించాలసిందిగా చట్టంలో మార్పులు చేసియున్నారు. భారత రిజర్వ్ బ్యాంకు వారు వారి ఉత్తర్వులు నెం. 17/19.51.007/2021-22 తేదీ 24.05.2021 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకులను సంబంధిత రాష్ట్ర సహకార ఎపెక్స్ బ్యాంకులలో బ్యాంకింగ్ నియంత్రణ చట్టము 2020 ననుసరించి విలీన పరిచి ప్రస్తుత మూడంచెల విధానాన్ని రెండంచెలకు కుదించుటకు చర్యలు తీసుకోవలసిందిగా కొరియున్నారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు భారత రిజర్వ్ బ్యాంకు వారి సలహానుసరించి తమ తమ రాష్ట్రాలలో సహకార బ్యాంకులలో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టుటకు ప్రతిపాదనలు పంపినట్లయితే తమ పరిధిలో ఆమోదం తెలపగలమని కోరియున్నారు. ఇట్టి సలహా సూచనలను అనుసరించి ఛత్తీస్గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, బీహార్, రాజస్థాన్ మరియు గుజరాత్ రాష్ట్రాలు సహకార రంగంలో వ్యవస్థీకృత మార్పుల ద్వారా రెండంచెల విధానాన్ని ప్రవేశ పెట్టుటకు కమిటీలను వేసియున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా జిల్లా సహకార కేంద్ర బ్యాంకులను నూతన జవసత్వాలు కల్పించుటకు, రాష్ట్ర సహకార బ్యాంకు పొందుతున్న షెడ్యూల్ బ్యాంకు హోదా డి.సి.పి. బ్యాంకులకు కూడా కొనసాగించుటకు, రాష్ట్ర రైతాంగానికి తక్కువ వడ్డీ శాతముతో పెట్టుబడి మరియు ఇతర ఋణ సౌకర్యాలు కల్పించుటకు భారత దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల మాదిరిగా సహకార బ్యాంకులలో ఒకే కార్యకలాపాల విధానాలను తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆజ్ఞలను విడుదల చేయవలసిందిగా తెలంగాణ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ధర్నా కార్యక్రమం ను చేపట్టనైనది.




### దొడ్డి కొమురయ్య 76వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పి చైర్పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి, జెడ్పి వైస్ చైర్మన్ హరిచరన్ రావు. పాల్గొన్న కౌన్సిలర్ లు కుసరీ అనిల్, కోరే గంగ మల్లు, పుల్ల గట్టు రాజు, పుల్ల మల్లయ్య, భగవాన్ రాజ్.



## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం



**ధర్మపురి జూలై 04 (ప్రజామంటలు):** ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొరిడె విశ్వనాథ శర్మ అధ్యక్షులుగా ఇందవరపు బండయ్య కార్యదర్శి గాను, కొరిడె నరహరి కోశాధికారి గాను, మ్యాన రాజయ్య సహాధ్యక్షులు గాను కొరుట్ల రాజనర్సయ్య ఉపాధ్యక్షులు (1) గాను, మహ్మద్ వజీర్ ఉపాధ్యక్షులు (2) గాను, పెండ్యాల రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు (1) గాను, గౌసియా బేగం ఆర్గనైజింగ్ సెక్రటరీ (2) గాను, సంగనభట్ల లక్ష్మీ నరహరి పబ్లిసిటీ సెక్రటరీ గాను. ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకారానికి జిల్లా అధ్యక్షులు పెద్ది ఆనంద్, జిల్లా కార్యదర్శి గంగరాజం, స్టేట్ కౌన్సిలర్ వనమాల సత్యనారాయణ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమములో సీనియర్ పాత్రికేయులు సంగనభట్ల రామకిష్టయ, సంగనభట్ల మోహన్ రావ, కాకెరి దత్తాత్రి, కాకెరి శంకర్ శర్మ, సంగనభట్ల సుభాష్ చంద్ర మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు. ఇందవరపు బండయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## జగిత్యాల లో ఎలక్ట్రానిక్ మీడియా ప్రమాణ స్వీకారం

**జగిత్యాల జూలై 04 (ప్రజామంటలు):** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అనుబంధ సంస్థ అయిన తెలగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జగిత్యాల శాఖ నియోజకవర్గ స్థాయి ఎలక్ట్రానిక్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గ బాధ్యత స్వీకరణ ప్రమాణ స్వీకార కార్యక్రమం జిల్లా కేంద్రంలోని వీకేబి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.... నూతనంగా బాధ్యతలు తీసుకున్న అధ్యక్షుడు జిల్లా సత్యం, ప్రధాన కార్యదర్శి వంశీ కృష్ణ తో పాటు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో జర్నలిస్ట్ ల పాత్ర వెలకట్టలేనిదని జర్నలిస్ట్ ల హక్కుల కోసం ప్రభుత్వం తరపున తమ సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దావ వసంత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి, బీజేపీ నాయకుడు రవీందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్లు పాల్గొన్నారు.






**24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా చిరంజీవి చుక్క గణేష్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో మరింత బలం ను చేకూర్చుకుని మీ తోటి వారికి కూడా బలంగా ఉండాలని మనస్పూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నామన్న హైదరాబాద్- రుద్రారం తోషిభా - యూనిట్ 11 మిత్ర బృందం**

## మంత్రి దయాకర్ రావు పుట్టినరోజు

### మొక్కలు నాటిన విద్యార్థులు

**రఘునాథపల్లి జూలై 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా



రఘునాథపల్లిలో రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా సోమవారం జడ్పీ స్కూల్ లో 200 మొక్కలను స్థానిక సర్పంచ్ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోకల శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి మున్సిపట్ల విజయ్, కట్ల సదానందం, స్కూల్ హెచ్.ఎం. నరసయ్య, టీచర్ నాగభూషణం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని 'అంకిత' ను ప్రశంసించిన వోరగంటి ఆనంద్

**మానకొండూర్ జులై 04 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన అనుముల శంకర్ కుమార్తె అనుముల అంకిత ఇటీవల ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా



తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమీషన్ సభ్యులు శ్రీ వోరగంటి ఆనంద్ వారి స్వగృహానికి వెళ్లి షీల్డ్ బహుకరించి శాలువా తో విద్యార్థినిని మరియు తల్లిదండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి, మండలానికి మరియు జిల్లాకి మంచి పేరు తీసుకొచ్చి ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్ లో కూడా ఇలాంటి ఫలితాలను సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీ ఆర్ స్ నాయకులు, వోరగంటి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**జన్మదినం సందర్భంగా పేదలకు, పారిశుద్ధ కార్మికులు, ఏరియా హాస్పిటల్ మహిళా సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన దళిత రత్న డాక్టర్ పి. సుగుణాకర్ రాజు. పాల్గొన్న యసారపు అశోక్, మరపక అనిల్ కుమార్, మునిగే దుర్గ ప్రసాద్, శ్రీధర్ నాగిళ్ల, పుల్లంగుల మణి.**

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com